విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily



సంపుటి : 3 సంచిక : 318 ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ శుక్రవారం 10 ఏప్రిల్ 2026 పేజీలు : 08 వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool

## సామాన్య ప్రజల ఆస్తులకు
# భద్రతే లక్ష్యం

- అందుకే కొత్త పాసు పుస్తకాలు ఇస్తున్నాం
- జూలై నాటికి 9 లక్షల పాస్ పుస్తకాలు ఇస్తామన్న సీఎం
- అవినీతి లేకుండా పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వాలని, ఎవరూ ట్యాంపర్ చేయకుండా బ్లాక్ చైన్ టెక్నాలజీ తీసుకువచ్చామన్న సీఎం



అమరావతి

భూమి అనేది కేవలం ఆస్తి మాత్రమే కాదని అది జీవనాధారం, భద్రత, గౌరవమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సామాన్య ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే లక్ష్యంతోనే పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తున్నట్లు బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గంలోని సూరేపల్లిలో 'మీ భూమి- మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికే ఇక్కడకు వచ్చినట్లు చంద్రబాబు తెలిపారు. మీ సంతోషంతో నా జన్మ ధన్యమైంది: పట్టాదారు పాస్‌పుస్తకం తమ చేతికందినప్పుడు ప్రజల్లో కలిగిన సంతోషం చూసి జన్మ ధన్యమైందని సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రం ఎంత విధ్వంసం అవ్వాలో అంత అయిందని, వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకండా పోయిందని ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. జగన్ పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయన్న సీఎం వాటిని ఇప్పుడు కూటని ప్రభుత్వం దారిలో పెడుతూ వివరాలు 2లో..



## నారీశక్తిని బలోపేతం చేద్దాం

- మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని మోదీ
- ఏప్రిల్ 16 నుంచి చారిత్రక పార్లమెంటు సెషన్
- లోక్‌సభ, అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు
- బ్లాగ్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు
- ప్రభుత్వ, పార్టీలు, వ్యక్తులకు అతీతంగా సహకరించాలి

వివరాలు 6లో..

## దేశాన్ని నడిపించే వారే
# నిజమైన హీరోలు

- వ్యవస్థలను మార్చే శక్తిగా యువత ఎదగాలి
- ఏయూ శతాబ్ది ఉత్సవ మెగాఫెస్ట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన పవన్
- వ్యవస్థలను మార్చే శక్తిగా యువత ఎదగాలని పిలుపు
- విద్యార్థులను ఎదుర్కోవడం కష్టమన్న పవన్



అమరావతి

వ్యవస్థలను మార్చే శక్తిగా యువత ఎదగాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. ఏయూ శతాబ్ది ఉత్సవ మెగాఫెస్ట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాజకీయంగా సరిగ్గా లేకపోతే తననైనా పక్కనపెట్టాలని సూచించారు. వైజ్ఞానికంగా, మేధోపరంగా దేశాన్ని అభివృద్ధిపథంలో వివరాలు 2లో..



## సీట్లు పెంచకుండా మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి

- కేంద్రానికి స్టాలిన్ డిమాండ్
- మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు కోసం 2011 జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే ఉత్తర భారత రాష్ట్రాల సీట్లు దాదాపు రెట్టింపు అవుతాయని ఆందోళన

వివరాలు 6లో..



## నౌకల్లోనే ఉండండి, బయటికి రావద్దు..

- హర్మూజ్‌లోని భారత నావికులకు కేంద్రం అడ్వయిజరీ
- భద్రతాకారణాల దృష్ట్యా ఇరాన్ దాని పరిసర జలాల్లో చిక్కుకుపోయిన భారత నావికులు సున్నితమైన ప్రదేశాలకు దూరంగా ఉండాలి
- అవసరమైతే తప్ప బయటకు రావద్దు

వివరాలు 6లో..

## జగన్ మోహన్‌రెడ్డి
# మావిగన్ జోకర్

- 3 రాజధానుల పేరుతో రుషికొండ మింగేసి ప్యాలెస్‌లు కట్టారు
- వారసులం అని చెప్పుకునే జగన్, వైఎస్సార్ పేరు వాడుకున్నారు
- వైఎస్సార్ ఆశయాలకు జగన్ వారసులు కాలేదు
- 'ఎక్స్' వేదికగా మండిపడ్డ షర్మిలా



అమరావతి

జగన్ మావిగన్ జోకర్ అయ్యారని ఏపీసీసీ అధ్యక్షురాలు, సోదరి వైఎస్ షర్మిలా రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మూడు రాజధానుల పేరుతో రుషికొండను మింగేసిన జగన్, సొంతానికి ప్యాలెస్?లు కట్టుకున్నారని ఆరోపించారు. అధికారం దూరమవగానే మావిగన్ పేరిట కొత్త వాదన వినిపిస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్ వారసులం అని చెప్పుకునే జగన్ ఆయన పేరును వాడుకున్నారు తప్పిస్తే, ఆయన ఆశయాలకు వారసులు కాలేదని దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీలో నిజంగా వైఎస్సార్ ఐడియాలజీ ఉంటే వివరాలు 2లో..

## బెంగాల్‌లో మళ్లీ అదే రిపీట్ అవుద్ది

- గత ఎన్నికల్లో జరిగిన ఆ అద్భుతం ఈ సారి భవానీపూర్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా పునరావృతం అవుతుంది
- "రాష్ట్రంలోని ప్రతికూల పరిస్థితులను ఓడించాలని బెంగాల్ ప్రజలు నిర్ణయించారు అని నేను చూశాను
- ఈ ఉత్సాహం, ఉత్తేజంలోనే బీజేపీ విజయం కనిపిస్తోంది.
- మమతా బెనర్జీ ప్రభుత్వంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు

వివరాలు 6లో..





## లెబనాన్‌లోని హెజ్బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడి

- 250 మందికిపైగా మృతి
- కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన వెంటనే లెబనాన్‌పై ఈ దాడులు
- తమ మిత్రపక్షాలపై కూడా దాడులు చేయకూడదని ఇరాన్ డిమాండ్ చేయగా.. ఇజ్రాయెల్ అంగీకరించలేదు

వివరాలు 6లో..


# వైఎస్ మరణం వెనుక జగన్ హస్తం ఉందని అప్పట్లో బొత్సనే చెప్పారు

- వైఎస్ చనిపోయిన సమయానికి ఎక్కడున్నారో జగన్ చెప్పాలి
- వైఎస్ చనిపోయారని తెలియకముందే జగన్ సంతకాలు సేకరించారు
- వైఎస్ మరణంపై చాలామంది అనుమానాలు వ్యక్తం చేశారు
- జగన్‌పై నిప్పులు చెరిగిన అచ్చెన్నాయుడు



అమరావతి

తండ్రి మరణం నిర్ధరణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాలు సేకరించిన వ్యక్తి జగన్ అని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. తండ్రి మరణాన్ని సానుభూతిగా మార్చుకుని ఒక్క అవకాశం అంటూ రాష్ట్రాన్ని జగన్ విధ్వంసం చేశాడని దుయ్యబట్టారు. సీఎం పదవి కోసం బాబాయి వైఎస్ వివేకాను హత్యచేసిన విషయం చిన్నపిల్లాడిని అడిగినా చెబుతారన్నారు. జగన్ జైలులో ఉన్నప్పుడు తన చెల్లి పాదయాత్ర ఎలా చేసిందో చూశామన్నారు. పార్టీ కోసం కష్టపడిన చెల్లెలికి ఆస్తిని కూడా ఇవ్వకుండా బయటకు పంపేసిన పరిస్థితి చూశామని ధ్వజమెత్తారు. " ఒక్క అవకాశమంటూ రాష్ట్రాన్ని జగన్ విధ్వంసం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన సమయానికి ఎక్కడున్నారో జగన్ చెప్పాలి. ఇతర రాష్ట్రాల్లో ఉండాల్సిన అవసరం జగన్‌కు ఎందుకో చెప్పాలి. వైఎస్ చనిపోయారని తెలియకముందే జగన్ సంతకాలు సేకరించారు. వైఎస్ మరణంపై చాలామంది అనుమానాలు వ్యక్తం చేశారు. వైఎస్ మరణం వెనుక జగన్ హస్తం ఉందని అప్పట్లో వివరాలు 2లో..



## స్త్రీలనే కాదు- పురుషులను కూడా అనుమతించని ఆలయాలున్నాయి

- శబరిమల అంశంపై సుప్రీంకోర్టులో మూడో రోజు కొనసాగుతోన్న విచారణ
- కేంద్రం తరఫున వాదనలు సమర్పించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా
- దేశంలోని కొన్ని ఆలయాల్లో పురుషులకు అనుమతి లేదని పేర్కొన్న కేంద్రం

వివరాలు 6లో..

# మళ్లీ తెరపైకి గ్రేటర్ రాయలసీమ

**కర్నూలు :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి ప్రాంతీయ వాదం తెరపైకి వచ్చింది. ఒకప్పుడు తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగిన టైమ్‌లోనే రాయలసీమ అస్తిత్వం అంటూ చర్చలు జరిగాయి. ఇప్పుడు గ్రేటర్ రాయలసీమ అంటూ మాజీమంత్రి మైసూరారెడ్డి మరోసారి స్లోగన్ అందుకున్నారు. నవ్యాంధ్రలో ఇప్పుడిప్పుడే రాజధాని వ్యవహారం ఒక కొలిక్కి వచ్చిందని అంతా అనుకుంటున్నారు. ఉమ్మడి ఏపీ నుంచి తెలంగాణా విడిపోయాక 2014 నుంచి 12 ఏళ్లుగా ఏపీ రాజధాని అంశం ప్రతి రోజు చర్చకు వస్తోంది.ఇప్పుడు అమరావతి రాజధానిగా పార్లమెంట్ ఉభయసభలు లైన్ క్లియర్ చేసినా..వైసీపీ మాత్రం మావిగన్ స్లోగన్ బలంగా వినిపిస్తోంది. ఏపీ రాజధానిగా అమరావతికి హోదా దక్కిందన్న సంతోషం దక్కిందో లేదో..వైసీపీ క్యాపిటల్ ఫైట్‌కు తెరలేపింది. సరే అది ఎప్పటికీ ఉండే ముచ్చటే అనుకుంటే..సీనియర్ రాజకీయ నేత మాజీమంత్రి మైసూరారెడ్డి ఒక బాంబు పేల్చారు. ఏపీలో రాజధాని పరిణామాలు, రాజకీయాలు చూస్తుంటే గ్రేటర్ రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం తప్పదని అనిపిస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు.ఏపీలో రాయలసీమకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విభజన సమయంలో ఆనాటి కేంద్ర ప్రభుత్వం నియమించిన శివరామకృష్ణన్ కమిషన్ చేసిన సిఫార్సులను గుర్తు చేశారు. అమరావతి ప్రాంతాన్ని కానీ విజయవాడ గుంటూరును కానీ రాజధానిగా ఎంపిక చేయొద్దని శివరామకృష్ణన్ కమిషన్ కీలక సూచనలు చేసిందంటున్నారు. దొనకొండ దగ్గర ఏకంగా 70 వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని కూడా కమిషన్ చెప్పిందన్నారు. అంతే కాదు రాజధాని నిర్మాణం కోసం వ్యవసాయ భూములను తీసుకోవద్దని ప్రైవేట్ భూములు అంతకంటే తీసుకోవద్దని కమిషన్ చెప్పిందంటున్నారు.కానీ 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు పట్టుబట్టి మరీ వ్యవసాయ భూములు, పైగా ముంపు ప్రాంతం అయిన అమరావతిని ఎంపిక చేశారని మైసూరారెడ్డి విమర్శించారు. మావిగన్ పేరుతో జగన్ కొత్త ప్రతిపాదనలు చేయడం మరింత బాధాకరం అన్నారు. నాడు అమరావతికి ఓకే చెప్పి..ఆ తర్వాత మూడు రాజధానుల నినాదాన్ని ముందుకు తెచ్చారన్నారు. ఇప్పుడు మావిగాన్ అంటూ అర్థం పర్దం లేని మాటలు ఎందుకు అంటూ మండిపడ్డారు. శివరామ కృష్ణన్ కమిషన్ వద్దు అన్నచోటే ఈ ఇద్దరు నాయకులు రాజధాని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఈపాటికే గ్రేటర్ రాయలసీమ ఉద్యమాన్ని ప్రారంభించాల్సి ఉందని, వయసు కారణంగా ఆగిపోతున్నానని అంటున్నారు. కానీ




రాయలసీమకు జరుగుతున్న అన్యాయంపై యువత స్పందించాలని వారు గ్రేటర్ రాయలసీమ నినాదంతో ఉద్యమించాలని మైసూరారెడ్డి పిలుపు ఇవ్వడం హాట్ టాపిక్‌గా మారింది.గ్రేటర్ రాయలసీమ డిమాండ్ కొత్తేమీ కాదు. ఏపీ, తెలంగాణ విభజన సమయంలో ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ రాయల తెలంగాణ కావాలని సోనియా గాంధీకి విన్నవించారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలను తెలంగాణతో కలిపితే అది ఒక బలమైన రాజకీయ శక్తిగా మారుతుందని ఆయన కోరారు. ఇక బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి లాంటి వాళ్లు ప్రత్యేక రాయలసీమ అంటూ దీక్షలు కూడా చేశారు. రాయలసీమ హక్కులు, నీళ్లు, నిధులు అంటూ కొన్నాళ్లు హడావుడి చేసి సైలెంట్ అయిపోయారు. గ్రేటర్ రాయలసీమ అంటూ మైసూరారెడ్డితో పాటు గంగుల ప్రతాప్‌రెడ్డి వంటి నేతలు గతంలోనే తెరమీదకు తెచ్చారు.ఆంధ్రప్రదేశ్ పర్యాటకంఒకప్పటి రాజధాని కర్నూలుతో పాటు మొత్తం రాయలసీమ ప్రాంతానికి ఇప్పటికీ అన్యాయం జరుగుతుందని చెబుతున్న నేతలు..కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలకు దక్షిణ కోస్తా జిల్లాలైన నెల్లూరు, ఒంగోలు జిల్లాలను కలిపి గ్రేటర్ రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం చేయాలన్నది వీరి ప్రధాన డిమాండ్. 2014లో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు కూడా కొందరు సీమకు అన్యాయం జరుగుతోందని ఆందోళనలు చేపట్టారు. కానీ, 2019 నుంచి 2024 వరకు జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్ల కాలంలో ఈ గళం పూర్తిగా మూగబోయింది. ఆ సమయంలో రాయలసీమ గురించి ఏ ఒక్కరూ నోరు మెదపలేదు. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండగా..ఓ వైపు అమరావతికి చట్టబద్ధత దక్కిన వేళ..గ్రేటర్ రాయలసీమ నినాదాన్ని పొలిటికల్ స్క్రీన్‌పైకి తేవడం ఆసక్తికరంగా మారింది.

# మామిడి రైతులపై యుద్ధ ప్రభావం

**విజయవాడ :** భారత్‌లో మామిడి సీజన్ ప్రారంభమైందంటే ఎగుమతిదారులలో ఎంతో ఉత్సాహం కనిపిస్తుంది. కానీ, 2026 ఏప్రిల్ నెలలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. పశ్చిమాసియాలో ముఖ్యంగా ఇరాన్ ప్రాంతంలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా భారతీయ మామిడి ఎగుమతులు ప్రస్తుతం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. మేలైన రకాలపై ఆల్ఫాన్సో, కేసర్, మన తెలుగు రాష్ట్రాల్లోప్రసిద్ధి చెందిన బంగినపల్లి వంటి రకాల ఎగుమతులకు ఈ యుద్ధం పెద్ద అడ్డంకిగా మారింది. రెండు నెలలుగా కొనసాగుతున్న యుద్ధం కారణంగా హర్మూజ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధించింది. దీనికి తోడు ఎర్ర సముద్రంలో నెలకొన్న అలజడుల వల్ల ప్రధాన షిప్పింగ్ లైన్లు తమ నౌకలను కేప్ ఆఫ్ గుడ్ హోప్ మీదుగా మళ్లించాల్సి వస్తోంది. ఈ మార్పు వల్ల ప్రయాణం కాలం విపరీతంగా పెరగడమే కాకుండా ఓడరేవుల్లో రద్దీ పెరిగి కంటైనర్లు సకాలంలో తిరిగి రావడం లేదు. మామిడి వంటి త్వరగా పాడైపోయే పండ్ల రవాణాకు రీఫర్ అని పిలిచే రిఫ్రిజిరేటెడ్ కంటైనర్లు అత్యవసరం. ఈ కంటైనర్లలో ఉష్ణోగ్రతను కచ్చితంగా 11 నుంచి 18 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉంచాలి. భారత్ సొంతంగా ఈ రీఫర్ కంటైనర్లను తయారుచేయదు. మనం పూర్తిగా అంతర్జాతీయ షిప్పింగ్ లైన్లపైనే ఆధారపడుతున్నాం. యుద్ధం కారణంగా ఈ కంటైనర్ల రాకపోకలు మందగించడంతో ప్రస్తుతం మార్కెట్‌లో వీటి కొరత తీవ్రంగా ఉంది. యుద్ధం కారణంగా రవాణా రంగంపై పడిన ఆర్థిక భారం సామాన్యులనుగ్గ్నుంతికి గురి చేస్తోంది. గల్ఫ్ దేశాలకు వెళ్లే సముద్ర రవాణా ఛార్జీలు కొన్ని మార్గాల్లో ఏకంగా 8 రెట్లు పెరిగాయి. యుద్ధం ఉన్న ప్రాంతాల గుండా ప్రయాణించే నౌకలపై బీమా ఛార్జీలు, అదనపు పన్నులు భారీగా పెరిగాయి. కేవలం మార్చి నెలలోనే రీఫర్ కంటైనర్ల ఛార్జీలు వెయ్యి డాలర్లు వరకు పెరిగాయి. కొన్ని మార్గాల్లో సుమారు నాలుగువేల డాలర్ల వరకు అదనపు పన్నులు విధిస్తున్నారు. ఇది సాధారణ రవాణా ఖర్చు కంటే దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ. ప్రపంచ మామిడి ఉత్పత్తిలో భారత్ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా పండే మామిడిలో



44 శాతం అంటే సుమారు 20.68 మిలియన్ టన్నులు భారత్ నుంచే వస్తున్నాయి. 2025 ఆర్థిక సంవత్సరంలో భారత్ 56.5 మిలియన్ డాలర్ల విలువైన 29,938 టన్నుల తాజా మామిడి ఎగుమతి చేసింది. మన ఎగుమతుల్లో 40 శాతం నుంచి 45 శాతం వాటా గల్ఫ్ దేశాలదే. ఏప్రిల్ నుంచి జూన్ వరకు ఉండే పీక్ సీజన్‌లో ఎగుమతిదారులకు ఇప్పటికే భారీ ఆర్డర్లు ఉన్నాయి. మామిడి పండు కోసిన తర్వాత కేవలం 28 రోజులు మాత్రమే నిల్వ ఉంటుంది. సముద్ర మార్గంలో ప్రయాణ కాలం పెరగడం వల్ల పండ్లు గమ్యస్థానానికి చేరే లోపే పాడైపోయే ప్రమాదం ఉంది. దీని వల్ల ఎగుమతిదారులు విమాన రవాణాను ఎంచుకోవాల్సి వస్తోంది. సముద్ర రవాణా ఖర్చు కేజీకి 50 నుంచి 80 రూపాయలు. విమాన రవాణా ఖర్చు కేజీకి 240 రూపాయల నుంచి 300 రూపాయలు. విమాన రవాణా దాదాపు ఐదు నుంచి ఆరు రెట్లు ఖరీదైనదిగా కావడంతో ఎగుమతిదారుల లాభాలు తగ్గిపోతున్నాయ. ఈ సంక్షోభం కేవలం ఎగుమతిదారులకే పరిమితం కాలేదు. మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లోని రైతులకు కూడా ఇది పెద్ద దెబ్బ. ఎగుమతులు నిలిచిపోతే, ఆ నిల్వలన్నీ స్థానిక మార్కెట్‌కు మళ్లుతాయి. దీని వల్ల దేశీయంగా మామిడి ధరలు భారీగా పడిపోయి రైతులకు కనీస పెట్టుబడి పోటీని ఎదుర్కోవడంలో కూడా భారత్ వెనుకబడే అవకాశం ఉంది.ఈ సమస్య కేవలం మామిడికే పరిమితం కాలేదు. అరటి, ద్రాక్ష, ఉల్లిపాయలు, సీ ఫుడ్ వంటి త్వరగా పాడైపోయే వస్తువులపై కూడా ఈ ప్రభావం పడింది. ముంబైలోని జీఎన్పీటీ ఓడరేవులో వందలాది కంటైనర్లు నిలిచిపోయాయి.

## కులరాజకీయాలు....

## పెరుగుతున్న ఒత్తిడి

**నెల్లూరు :** రాష్ట్ర రాజకీయాల్లో సామాజిక వర్గాల ప్రభావం రోజు రోజుకు పెరుగుతోంది. ఒకప్పుడు పార్టీల అంతర్గత వ్యవహారాలుగా ఉన్న కుల ఆధారిత నిర్ణయాలు ఇప్పుడు బహిరంగ చర్చలకు వస్తున్నాయి. ప్రజలు కూడా తమ వర్గాలకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారు, ఏ మేరకు అవకాశాలు కల్పిస్తున్నారు అనే విషయాలను నేరుగా ప్రశ్నించే స్థాయికి వచ్చారు. ఇది రాజకీయ వ్యవస్థలో ఒక పెద్ద మార్పుగా భావించవచ్చు.ఇప్పటి వరకు రాజకీయ పార్టీలు టికెట్ల కేటాయింపులో సామాజిక సమీకరణాలను పరిగణలోకి తీసుకున్నప్పటికీ, అది ఎక్కువగా పార్టీ లోపలే పరిమితమయ్యేది. సమాజంలో ఉన్న పరిస్థితులను బట్టి కొన్ని వర్గాలకు ఎక్కువ అవకాశాలు, మరికొన్ని వర్గాలకు తక్కువ ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతూ వచ్చేది. అయితే, ఈ అసమానతలను చాలా వర్గాలు సహజంగా అంగీకరించేవి. ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారుతోంది.ఉమ్మడి అనంతపురం జిల్లాలో బోయ సమాజం పెద్ద సంఖ్యలో ఉంది. ఈ వర్గం చాలా కాలంగా ఎస్టీ హోదా కోసం డిమాండ్ చేస్తోంది. అదే విధంగా చిత్తూరు జిల్లాలో రెల్లి సమాజం గణనీయంగా ఉంది. వీరు వ్యవసాయం, సంప్రదాయ వృత్తులతో జీవనం సాగిస్తూ ఉన్నప్పటికీ, రాజకీయంగా తగిన గుర్తింపు లేదని భావిస్తున్నారు.ఇక ఉమ్మడి కృష్ణా జిల్లా లో వైశ్య వర్గం కూడా ఇప్పుడు రాజకీయంగా చైతన్యం పొందుతోంది. తమకు తగిన ప్రాతినిధ్యం లేదని భావిస్తూ వారు కూడా తమ డిమాండ్లను బలంగా వినిపిస్తున్నారు. తూర్పు గోదావరి,పశ్చిమ గోదావరి జిల్లాల్లో కేవలం కాపు వర్గం మాత్రమే కాకుండా, ఇతర సామాజిక వర్గాలు కూడా గణనీయంగా ఉన్నాయనే విషయం స్పష్టంగా కనిపిస్తోంది.ఇలా ప్రతి జిల్లాలోనూ కొన్ని వర్గాలు తమకు సరైన అవకాశాలు లభించడం లేదని భావిస్తున్నాయి. ఇప్పటి వరకు నియోజకవర్గాల సంఖ్య పరిమితంగా ఉండటం, పోటీ తీవ్రంగా ఉండటంతో ఈ అసంతృప్తి అంతగా బయటకు రాలేదు. కానీ పరిస్థితులు మారుతున్నాయి. త్వరలో జరిగే నియోజకవర్గాల పునర్విభజన కారణంగా సీట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. దీంతో ప్రతి వర్గం తమకు ఎక్కువ ప్రాధాన్యం కావాలని కోరుతోంది.ముఖ్యంగా మండలాలు, పట్టణ స్థాయిలో నాయకత్వం వహిస్తున్న సామాజిక వర్గాల నేతలు ఈ డిమాండ్లను ముందుకు తెస్తున్నారు. ఇది క్రమంగా రాష్ట్ర స్థాయిలో పెద్ద చర్చగా మారుతోంది. అన్ని రాజకీయ పార్టీలపై ఈ ఒత్తిడి పెరుగుతోంది. ప్రతి వర్గాన్ని సంతృప్తి పరచాల్సిన అవసరం ఏర్పడుతోంది.ఈ పరిస్థితుల్లో టికెట్ల కేటాయింపు ప్రక్రియ పార్టీలకు పెద్ద సవాల్‌గా మారే అవకాశం ఉంది. సమతుల్యత పాటించకపోతే అసంతృప్తి పెరిగే ప్రమాదం ఉంది. అందుకే ఈసారి ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక నిజంగా కత్తిమీద సాములా మారుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## సామాన్య ప్రజల ఆస్తులకు భద్రతే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

వస్తుందన్నారు. గత ప్రభుత్వంలో నాయకులు ప్రజల భూమిపై కన్నేశారని మండిపడ్డారు. ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో భూ వివాదాలకు తెరలేపారని, పట్టా పుస్తకంపైన జగన్ ఫొటో వేసుకున్నారని గుర్తు చేశారు. ఆస్తి మీదైతే- ఫొటో ఆయనది ఉండేదని అన్నారు. గత పాలకులు చేసిన అక్రమాలు, పాపాలు ఇప్పటికీ ఇంకా వెంటాడుతున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. గత పాలకులు చేసిన పనులు చూస్తే మతిపోయిందని, నూటికి 90 శాతం రెవెన్యూ సమస్యలపైనే అర్జీలు వచ్చేవని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మీకు భూ హక్కు ఇచ్చే బాధ్యత తీసుకోవాలని అప్పుడే సంకల్పించినట్లు చంద్రబాబు తెలిపారు. 1.12 కోట్ల పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చే బాధ్యత తీసుకుంటానన్నారు. 16,816 గ్రామాలు రీ సర్వే చేయాలన్నారు. ఇప్పటికే 21.23 లక్షల కొత్త పాస్ పుస్తకాలు ప్రజలకు ఇచ్చామని తెలిపారు. జూలై నాటికి 9 లక్షల పాస్ పుస్తకాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇంకా 80 లక్షల పాస్ పుస్తకాలు ఇవ్వాలని చంద్రబాబు వివరించారు.

## వైఎస్ మరణం వెనుక జగన్ హస్తం ఉందని అప్పట్లో బొత్సనే చెప్పారు

-మొదటిపేజీ తరువాయి

బొత్సనే చెప్పారు. రాజశేఖర్‌రెడ్డి మరణానికి జగన్ కారణమనే అనుమానం వస్తోంది. పదవి కోసం తల్లి, చెల్లి, బాబాయ్, ఎవరినీ జగన్ వదలరని అందరికీ తెలుసు. జగన్‌ను సీఎం చేసేందుకు ఆయన చెల్లి ఎంతో కష్టపడింది. కష్టపడిన చెల్లిని ఇంటి నుంచి బయటకు గెంటేశారు. చెల్లికి సమాన వాటా ఇవ్వాలని చెబితే తల్లినీ బయటకు పంపిన వ్యక్తి జగన్" అని మంత్రి అచ్చెన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. " వైఎస్ చనిపోయిన సమయంలో జగన్ ఎక్కడ ఉన్నారో చెప్పాలి. వైఎస్ ఆచూకీ తెలియక అందరూ ఆందోళన చెందుతుంటే సీఎం పదవి కోసం పాకులాడుతారా?. ఏం జరిగిందో నిర్ధారణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాల సేకరణ చేస్తారా?. రిలయన్స్ ఏజెన్సీలపై దాడి చేయించారు, మళ్లీ అదే రిలయన్స్‌ను మంచి చేసుకుని రాజ్యసభ స్థానాలిచ్చారు. చాలామంది సీనియర్ నాయకులు అనేక రకాలుగా మాట్లాడారు. వైఎస్ మృతి వెనుక జగన్ హస్తం ఉందని సాక్షాత్తూ బొత్సనే మాట్లాడారు. సభ్యసమాజంలో ఎవరూ ఇలాంటి పనిచేయరని అనుకున్నాం. ఒక సైకోకు పదవీ వ్యామోహం వస్తే, ఆ పదవి కోసం ఏమైనా చేస్తారు. తండ్రి మరణాన్ని సానుభూతిగా మలచుకొని ఎలా ప్రవర్తించారో చూశాం."

## జగన్ మోహన్‌రెడ్డి 'మావిగన్' జోకర్

-మొదటిపేజీ తరువాయి

జగన్ సీఎం అయ్యి కూడా వైఎస్సార్ జలయజ్ఞాన్ని ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. బీజేపీకి దత్తపుత్రుడుగా ఎందుకు మారారు : వైఎస్సార్ వ్యతిరేకించినా బీజేపీకి దత్తపుత్రుడుగా ఎందుకు మారారని జగన్?ను నిలదీశారు. దళితులు, క్రిస్టియన్లపై దాడులు జరుగుతుంటే మౌనంగా ఎందుకున్నారని ప్రశ్నించారు. వైఎస్సార్ ప్రజాప్రస్థానం పాదయాత్రకు నేటికి 23 ఏళ్లు అయ్యాయని వైఎస్ షర్మిలా గుర్తుచేశారు. 2003 ఏప్రిల్ 9న చేవెళ్ల నుంచి ఇచ్చాపురం వరకు 1457 కిలోమీటర్లు వైఎస్సార్ పాదయాత్ర చేపట్టారని తెలిపారు. వైఎస్సార్, కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలోనే కాదు, దేశంలోనూ అధికారంలో తెచ్చిన ఒక శాశ్వత జ్ఞాపకంగా ఉండిపోయారన్నారు. ౯ా= ఐడియాలజీ కాంగ్రెస్?తోనే సాధ్యమని పేర్కొన్నారు.


### వైఎస్సార్ ట్యాగ్ లైన్ వాడుకోవడం తప్పిస్తే

మాట తప్పం, మడమ తిప్పం అనే వైఎస్సార్ ట్యాగ్ లైన్ వాడుకోవడం తప్పిస్తే జగన్ చేసిందేమిటని షర్మిలా నిలదీశారు. పూర్తిగా మద్యనిషేధం విధిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ఓన్లీ క్యాష్ అంటూ కల్తీ మద్యం అమ్మడం మాట తప్పడం కాదా అని విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు. వైఎస్సార్ హయాంలో మొదలైన ఉపాధిహామీ పథకం ఇప్పుడు నిర్వీర్యం అవుతుంటే జగన్ నోరు మెదపకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలని 'ఎక్స్' వేదికగా షర్మిల ప్రశ్నించారు.

### సంక్షేమానికి సారథి దివంగత నేత వైఎస్సార్

అలాగే సంక్షేమానికి సారథి దివంగత నేత వైఎస్సార్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆయన ప్రతీ పథకం ప్రజల కష్టం కన్నీళ్ల నుంచి పుట్టిందే అని వైఎస్ షర్మిలా తెలిపారు. ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్, జలయజ్ఞం, ఇందిరమ్మ పక్కా ఇళ్లు, పావుల వడ్డీకే రుణాలు, 108/104 అంబులెన్స్ సేవలు ఇలా ప్రతీది ఒక చరిత్ర అని వెల్లడించారు. మిగతా రాష్ట్రాలకు ఆనాడు వైఎస్సార్ పథకాలు ఆదర్శంగా నిలిచాయన్నారు. వైఎస్సార్ ఐడియాలజీ బ్రతికి ఉంది కేవలం కాంగ్రెస్ పార్టీలోనే అన్నారు. మహానేత ఆశయాలు మళ్లీ కాంగ్రెస్?తోనే సాధ్యం అన్నారు.

## దేశాన్ని నడిపించే వారే నిజమైన హీరోలు



-మొదటిపేజీ తరువాయి

నడిపించిన మహనీయులనే నిజమైన హీరోలుగా యువత గుర్తించాలని పవన్ కల్యాణ్ సూచించారు. విశాఖలో ఏయూ శతాబ్ది ఉత్సవాల మెగా కల్చరల్ ఫెస్ట్‌లో పవన్ ప్రసంగించారు. చదువులు పూర్తి చేసుకున్న యువత వ్యవస్థల్లో మార్పు తీసుకువచ్చే బలమైన శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు.

'దేశాన్ని మార్చే భావితరాన్ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే నేను రాజకీయాల్లోకి వచ్చా. చరిత్ర చదివినప్పుడు, భగత్‌సింగ్ గురించి తెలుసుకున్నప్పుడు దేశం కోసం ఎంతమంది చనిపోయారో తెలుసుకుంటే మనకు స్వార్థంగా ఉండాలనిపించదు. చాలా బాధ్యతగా భావితరాల కోసం పని చేయాలి. అందరూ రాష్ట్రం ఏమైపోతుందోనని భయపడుతున్నప్పుడు ఇక్కడి బిడ్డల కోసం, చెల్లెమ్మల భవిష్యత్తు కోసం నిలబడ్డా. గెలుస్తామో, ఓడతామో తర్వాత విషయం పొలిటికల్‌గా పవన్ కల్యాణ్ సరిగా పని చేయకపోతే పక్కన పెట్టేయండి. యువత నేరుగా రాజకీయాల్లోకి రాకపోయినా ఒక భావజాలాన్ని పెంపొందించుకోవాలి. అది సక్రమంగా ఉండాలి. లేకపోతే ఒక తరమే నాశనమైపోతుంది. 1970, 1980ల్లో సాధ్యంకాని భావజాలాన్ని నమ్మి చాలా మంది అడవుల్లో చనిపోయారు. అది నాకు చాలా బాధ కలిగించింది. ఈ విషయం 2014లో అయితే చెప్పేవాణ్ని కాదు. ఇప్పుడు నలిగి, దెబ్బతిని మాట్లాడుతున్నా. మనం కలిసే వ్యక్తుల్లో అందరూ నచ్చకపోవచ్చు. వారిలో మంచినే తీసుకోండి'. -పవన్? కల్యాణ్?, ఉపముఖ్యమంత్రి

అరాచక ప్రభుత్వాన్ని ఎదుర్కోవడం కన్నా విద్యార్థులను ఎదుర్కోవడమే కష్టమని పవన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యార్థుల వద్ద తెలివి కాకుండా మనసే వాడతానన్నారు. దేశాన్ని మార్చే భావితరాన్ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే రాజకీయాల్లోకి వచ్చినట్లు పవన్ చెప్పారు. యువత నేరుగా రాజకీయాల్లోకి రాకపోయినా ఒక భావజాలాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. మన ఆలోచనలు, చర్యలే భవిష్యత్తును నిర్ణయిస్తాయి: దేశం ప్రధాని మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ లక్ష్యంతో వెళ్తుండగా, సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రం కొత్త ఆవిష్కరణలు, ఆలోచనలతో పునర్నిర్మాణం దిశగా అడుగులు వేస్తుందని పవన్? అన్నారు. మన భవిష్యత్తును పరిస్థితులు కాదు, మన ఆలోచనలు, చర్యలే నిర్ణయిస్తాయన్నారు. యువత విజ్ఞానం, ఆలోచనలు సామాజిక సమస్యల పరిష్కార మార్గాలుగా రూపాంతరం చెందాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలను తిలకించిన ఆయన వారితో ఫొటోలు దిగారు. కార్యక్రమంలో ఏయూ వీసీ రాజశేఖర్, ఫెస్ట్ నిర్వాహకులు విజయ్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పరశురామేశ్వర స్వామి మహా కుంభాభి షేకానికి యార్లగడ్డ ఆహ్వానం





**గన్నవరం, పెన్ సత్తా, ఏప్రిల్ 09:**తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం గుడిమల్లం లోని ఆనందవల్లీ సమేత పరశు రామేశ్వర స్వామి దేవస్థానంలో జరగనున్న మహా కుంభాభిషేక మహోత్సవానికి సంబంధించి ఆలయ కమిటీ ప్రతినిధులు ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ను మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు. ఏప్రిల్ 19 నుండి 23, 2026 వరకు ఐదు రోజుల పాటు జరిగే ఈ మహోత్సవంలో ప్రధాన ఘట్ట మైన మహా కుంభాభి షేకం ఏప్రిల్ 23 వ తేదీ గురువారం ఉదయం 7:30 నుండి 8:30 గంటల మధ్య వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు బుధవారం ఆలయ ప్రధాన అర్చకులు వంశీ కృష్ణ శర్మ, కార్యనిర్వహణాధికారి కోటి రామచంద్రా రెడ్డి, బోర్డు సభ్యులు ఎమ్మెల్యేను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. భారతదేశం లోనే అత్యంత ప్రాచీన శివాలయాలలో ఒకటిగా పేరుగాంచిన ఈ ఆలయం ప్రస్తుతం కేంద్ర పురావస్తు శాఖ ఆధీనంలో ఉంది. ఆలయంలో నిర్వహించే ధార్మిక కార్యక్రమాల పై ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గతంలో శాసనసభలో ప్రత్యేకంగా ప్రస్తావించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం పురావస్తు శాఖ నిబంధనల ప్రకారం మూలవిరాట్ శివలింగానికి రోజుకు ఒక్కసారే అభిషేకం నిర్వహిస్తుండగా, ఆగమ శాస్త్రం ప్రకారం రోజుకు రెండు పూటలా అభిషేకం జరిగేలా చర్యలు తీసుకోవాలని యార్లగడ్డ అసెంబ్లీ వేదికగా కోరారు. ఆలయ ప్రాముఖ్యతను గుర్తించి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినందుకు ఆలయ ప్రధాన అర్చకులు మరియు బోర్డు సభ్యులు ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తమ ఆహ్వానాన్ని మన్నించి ఈ మహా క్రతువులో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని వారు విజ్ఞప్తి చేశారు.

# దుర్గమ్మ తల్లి ని దర్శించుకున్న సిఎం రమేష్, పంచకర్ల







**పరవాడ, పెన్ సత్తా, ఏప్రిల్ 09:**మండలం లోని వెన్నెలపాలెం గ్రామ దేవత దుర్గమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు. వెన్నెలపాలెం గ్రామ దేవత పండుగ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి, మాడుగుల నియోజవర్గ శాసనసభ సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి ఆహ్వానం మేరకు వెన్నెల పాలెం గ్రామ దేవత దుర్గమ్మ తల్లి అమ్మవారి పండుగ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, దుర్గమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి యొక్క తీర్థ ప్రసాదాలు స్వీకరించిన సీఎం రమేష్, పంచకర్ల రమేష్ బాబు. ఈ సందర్భంగా ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు ప్రజా ప్రతినిధులు ఇరువురికి ఘన స్వాగతం పలికి, దశాలువాతో సత్కరించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సురేంద్ర మోహన్, సీనియర్ నాయకులు పంచకర్ల ప్రసాద్ రావు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బండారు అప్పల నాయుడు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాస రావు, మండల ఉపాధ్యక్షులు వెన్నెల నరసింహా రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బుగిడి రామ గోవింద, మండల ఉపాధ్యక్షులు వర్రి పరదేశి నాయుడు, చింతకాయల ముత్యాలు, పైలా వరలక్ష్మి, రొంగలి కళ్యాణ్, అర్జిల్లి అప్పలరాజు, కాకి బాబు, గ్రామ ముఖ్య నాయకులు, గ్రామ పెద్దలు, పరవాడ మండలం ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# సురక్షిత మైన తాగునీరు అందించడమే అమరజీవి జలధార ముఖ్యోద్దేశం.

* సుమారు 7 లక్షల మందికి తాగునీరు అందించే కార్యక్రమానికి శ్రీకారం.
* కూటమి పాలనలో ఆత్రేయపురం మండలానికి మహర్దశ.








**కొత్తపేట, పెన్ సత్తా, ఏప్రిల్ 09:**కొత్తపేట, పి గన్నవరం, రాజోలు, అమలాపురం పార్ట్ నియోజకవర్గాలకు స్వచ్ఛమైన సురక్షిత మంచినీరు అందించే ప్రాజెక్టు మన నియోజకవర్గం లోని వసంత వాడలో ఏర్పాటు చేయడం మన అదృష్టం ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు. ప్రతీ ఇంటికీ సురక్షిత మైన తాగునీరు అందించడమే అమరజీవి జలధార కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం మండలం వసంతవాడలో మెగా వాటర్ ప్రాజెక్టుకు ఆయన కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఈ కార్యక్రమానికి ప్రధాన కారకులైన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో అమరజీవి జలధారతో రూ.850 కోట్లతో సెంట్రల్ డెల్టాలో సుమారు 7 లక్షల మందికి తాగునీరు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దానిలో భాగంగా సెంట్రల్ డెల్టాకు సంబంధించిన నాలుగు నియోజకవర్గాలకు, 11 మండలాలకు, ఏడు లక్షల మందికి తాగునీరు అందించే హెడ్ వర్క్స్ కార్యక్రమానికి ఆత్రేయపురం మండలం వసంత వాడలో 10 ఎకరాలు స్థలాన్ని రైతుల దగ్గర సేకరించి ప్రాజెక్టు పనులకు గురువారం శంకుస్థాపన చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. స్థలం అందించిన రైతులను సన్మానించి అభినందలను తెలిపారు. లక్షలాదిమందికి సురక్షిత మైన తాగునీరు అందించడానికి ఈ ప్రాజెక్టు దోహద పడుతుందన్నారు. ఇకనుంచి పి గన్నవరం, రాజోలు, కొత్తపేట, అమలాపురం ప్రాంతాల్లోని ప్రజలందరికీ ఇంటింటికి మంచి నీటి కుళాయిలు ఏర్పాటుతో పాటు ఇప్పటికే ఉన్న వాటర్ ట్యాంక్లు అన్నిటికీ సురక్షిత మైన తాగునీరు లింక్ ఆఫ్ చేసే కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ ప్రాజెక్టు మెగా ఇంజనీరింగ్ కంపెనీ వారు చేపట్టడం, ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ వారు కూడా చాలా ప్రతిష్టాత్మకంగా ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. కోనసీమ ప్రజలకు తాగునీరు అందించే ప్రాజెక్టు కొత్తపేట నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం ఇందుకు వసంతవాడ గ్రామం వేదిక అవడం నియోజకవర్గ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్టు మంజూరు చేసిన ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కూటమి పాలనలో ఆత్రేయపురం మండలానికి మహర్దశ పట్టిందని ఆయన వ్యాఖ్యానించారు. కోనసీమ తిరుమల వాడపల్లి దేవస్థానం అభివృద్ధి, లొల్లలాకుల పునర్నిర్మాణానికి నిధుల మంజూరు, వసంతవాడలో మెగా వాటర్ ప్రాజెక్ట్ ఏర్పాటు, టెంపుల్ టూరిజం, డ్రాగన్ పడవల పోటీలతో టూరిజం అభివృద్ధి ఇలా అన్ని రంగాల్లో ఆత్రేయపురం మండలం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా పర్యటనకు వచ్చిన హోం మంత్రి కి స్వాగతం పలికిన చింతమనేని



**ఏలూరు, పెన్ సత్తా, ఏప్రిల్ 09:** జిల్లా పర్యటన నిమిత్తం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత కి అప్పన్నవీడు లో పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికిన దెందులూరు ఎమ్మెల్యే  చింతమనేని ప్రభాకర్. అనంతరం అప్పన్నవీడు అభయాంజనేయ స్వామి ని దర్శించుకున్న హోం మంత్రి అనిత. అనిత కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనం అందించిన వేద పండితులు. హోం శాఖ మంత్రి అనిత కి సాంప్రదాయ బద్దంగా చీర, సారెను అందించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.

ఎమ్మెల్యే చింతమనేని క్యాంపు కార్యాలయంలో కూటమి నాయకులతో రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ఆత్మీయ సమావేశంలో తమ నాయకులను, వ్యక్తిగత సిబ్బందిని సైతం ఎంతో ఆప్యాయంగా పేరు పేరునా హోం మంత్రి అనిత కి పరిచయం చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.

దెందులూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రజల కోసం కూటమి నాయకత్వం ఎంతో బలంగా పనిచేస్తుందని, నియోజకవర్గంలో అంకితభావంతో పనిచేసే మహిళా నాయకులు కార్యకర్తలు ఉండటం ఎంతో అభినందనీయమన్న రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత అన్నారు. తమ ఇంటికి విచ్చేసిన రాష్ట్ర హోం శాఖ మంత్రి కి తెలుగు సాంప్రదాయం మర్యాదలను పాటిస్తూ పూజ మండపం వద్ద చీర సారెలను కానుకగా సమర్పించిన ఎమ్మెల్యే సతీమణి చింతమనేని రాధా రాణి. అనంతరం చింతమనేని కుటుంబ సభ్యులతో కలిసి అల్పాహార విందు కార్యక్రమంలో పాల్గొన్న హోం మంత్రి. ఈ

ఆత్మీయ సమావేశం అనంతరం రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత విజయవాడకు బయలుదేరి వెళ్ళారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షులు బడేటి చంటి, రాష్ట్ర అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, కూటమి నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు - మన జెండా కార్యక్రమంలో జెండా ఆవిష్కరణ చేసిన సిఎం రమేష్

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్న ఎంపీ.



**పరవాడ, పెన్ సత్తా, ఏప్రిల్ 09:** మండలం లోని పి. బోనంగి గ్రామంలో మన ఊరు -- మన జెండా కార్యక్రమంలో భాగంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జెండా ఆవిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంపీ మాట్లాడుతూ గ్రామానికి అవసర మైన మౌలిక సదుపాయాలను కచ్చితంగా పరిగణ లోకి తీసుకుంటామని తెలిపారు. గ్రామస్తులు తెలియజేసిన సమస్యలను స్థానిక శాసనసభ్యులతో సమన్వయం చేసుకుని పూర్తి స్థాయిలో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామంలో మంచి నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రతి గ్రామాన్ని సందర్శిస్తున్నామని వెల్లడించారు. బీజేపీ భావజాలం సిద్ధాంతాలను ప్రతి కుటుంబం లోకి తీసుకెళ్లే బాధ్యత బీజేపీ కార్యకర్తలు క్రియాశీలక సభ్యుల పై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ పై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు



**విశాఖపట్నం, పెన్ సత్తా, ఏప్రిల్ 09:**దేశ చరిత్రలో ఎప్పుడూ, ఎక్కడా లేని విధంగా ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ ఎ.బి.ఎన్ లో కొత్త పలుకు పేరుతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన రెడ్డి ని, పార్టీని, ముఖ్యంగా పార్టీ నాయకుల భార్యలను నీచ, నికృష్ట మైన పదజాలంతో దూషించడం అమానవీయం అని శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి అన్నారు.

జర్నలిజం విలువలు దిగజారుస్తు చేసిన ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ, ఎమ్మెల్సీ సభ్యురాలు వరుదు కళ్యాణి, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు గురువారం ఎం.వి.పి కోలని పోలీస్ స్టేషన్ లో అధికారులకు పిర్యాదు చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన దగ్గర నుంచి మహిళల పై హత్యలు, హాత్యాచారాలు ఎక్కువ అవటమే కాకుండా, మహిళల పై చులకన భావనతో మాట్లాడే వాళ్ళకి, ప్రభుత్వం మద్దతు తెలిపే విధంగా ప్రవర్తించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించడం జరిగినది. ప్రభుత్వం స్పందించి ఆంధ్రజ్యోతి అధినేత రాధాక్రిష్ణ పై కేసు నమోదు చేసి, మరలా మరలా ఇలాంటి వ్యాఖ్యలు ఎవరు చేసిన శిక్ష తప్పదు అనే విధంగా వారికి తగిన శిక్ష పడేలా చేసి, మహిళలకు రక్షణ కల్పించే విధంగా పరిపాలన చేయాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు జి.రవిరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు పల్లా దుర్గారావు, పి.వినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మువ్వల సురేష్, రాష్ట్ర మత్స్యకార విభాగం అధ్యక్షులు పేర్ల విజయ్ చందర్, రాష్ట్రఎస్సీ విభాగం అధికార ప్రతినిధి అల్లంపల్లి రాజబాబు, రాష్ట్ర బిసి విభాగం ఉపాధ్యక్షులు కంట్రెడ్డి రామన్న పాత్రుడు, జిల్లా కార్యదర్శి ఉమ్మిడి దాసు, రాష్ట్ర ప్రచార విభాగం ప్రధాన కార్యదర్శి సత్తి మందారెడ్డి, రాష్ట్ర ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి గుడపాటి విక్టర్, రాష్ట్ర బిసి విభాగం ప్రధాన కార్యదర్శి పీతల మహేష్, రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి వానపల్లి ఈశ్వరరావు,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నండూరి సుబ్రహ్మణ్యం,రాష్ట్ర సోషల్ మీడియా విభాగం కార్యదర్శి బెవరా జగదీష్,రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గుడ్ల గణేష్ రెడ్డి, మండెం పద్మజ, సూరాడ వెంకటలక్ష్మి, వసంత, పర్వీన్, వార్డు అధ్యక్షులు పీతల గోవింద్, నీరజ్ కుమార్, పతివాడ కనకరాజు,సత్యాల వెంకట్,కణితి మరియదాసు,చొల్లంగి నాగేశ్వరరావు,పలికిల నీలారెడ్డి,ఉమ్మిడి కళ్యాణ్,యనమరెడ్డి కుమార్ రెడ్డి,మదుపాడ రవి,బూస రమణారెడ్డి,పల్లా శ్రీనివాస్,మీసాల ప్రదీప్,నగిరెడ్ల పోలిశెట్టి,సాధిక్,ప్రసంగి వాసు,కనకాల కృష్ణ,సంపంగి సురేష్,బేత దుర్గారావు,బోర కుమార్ రెడ్డి,యడ్ల వేణుగోపాల్,కుదిరెడ్ల వెంకటరావు, మహేష్,దానేష్,రాజశేఖర్, మంగరాజు,నారాయణ పాల్గొన్నారు.

## పోషణ్ పక్వాడా అవగాహన పక్షోత్సవాల గోడ పత్రికలను ఆవిష్కరించిన కలెక్టర్



**అనకాపల్లి, పెన్ సత్తా, ఏప్రిల్ 09**: ప్రతి ఒక్కరూ 8 వ పోషణ్ పక్వాడా అవగాహన పక్షోత్సవాల కార్యక్రమంలో భాగస్వాములై, చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఆరోగ్యకర మైన అలవాట్లను అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో 8 వ పోషణ్ పక్వాడా అవగాహన పక్షోత్సవాల గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

ఆవిష్కరణ కార్యక్రమంలో ఐ.సి.డీ.ఎస్. పీడీ ఎన్. సూర్య లక్ష్మీ ,డి ఎం. హెచ్ ఓ డాక్టర్ హైమావతి, ఐ.సీ.డి.ఎస్.సిబ్బంది, తదితర అధి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అంశాలు:

1. తేదీలు: ఈ నెల 9 వ తేదీ నుండి 23 వ తేదీ వరకు ఈ వేడుకలు నిర్వహించ బడతాయి. 2. ప్రధాన ఉద్దేశ్యం: మొదటి ఆరు ఏళ్లలో మెదడు అభివృద్ధిని పెంపొందించడం అనే ఇతివృత్తంతో ఈ కార్యక్రమం సాగనుంది. 1. పురుషుల భాగస్వామ్యం: ఈ ఏడాది గర్భధారణ సమయం నుండి శిశువు పెంపకం వరకు తండ్రుల పాత్రను పెంచడంపై ప్రత్యేక దృష్టి సారించారు. రాబోయే కార్యక్రమాలు: జిల్లా వ్యాప్తంగా ఈ 15 రోజుల పాటు వివిధ థీమ్‌ల ఆధారంగా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

1. మొదటి 1000 రోజులు: గర్భిణీ స్త్రీలు, శిశువుల పోషణ పై సుపోషిత జనని, స్వస్థ శిశు పేరిట అవగాహన సదస్సులు, తండ్రులకు పోషకాహార తయారీ పోటీలు. 2. జంక్ ఫుడ్ రహిత సమాజం: ప్యాకెట్ ఫుడ్స్ మానేసి, చిరుధాన్యాలు వంటి సంప్రదాయ ఆహారం వైపు మళ్లించేలా ప్రదర్శనలు స్వాప్ ది స్నాక్ ఎగ్జిబిషన్లు. 3. ఆటపాటలతో విద్య: 3 నుండి 6 ఏళ్ల పిల్లల కోసం "ఖేల్-సే-సీఖ్" కార్నివాల్ మరియు తండ్రుల కోసం ప్రత్యేక స్టోరీ టెల్లింగ్ సెషన్లు. 4. అడల్ట్ డ్రాయింగ్ పోటీలు: పెద్దల కోసం పోషణ, మెదడు అభివృద్ధి అంశాల పై చిత్రలేఖన పోటీలు నిర్వహించ బడతాయి.

# ఏబిఎన్ రాధాకృష్ణ పై చర్యలు తీసుకోవాలి ఉషశ్రీ చరణ్ పిర్యాదు






**పెనుకొండ, పెన్ సత్తా, ఏప్రిల్ 09:**పెనుకొండ నియోజకవర్గం లోని డీఎస్పీ ఆఫీస్ నందు ఏబిఎన్ ఆంధ్రజ్యోతి టెలివిజన్ ఛానల్ లో తేదీ 04.04.2026 న ప్రసార మైన వీకెండ్ కామెంట్ బై ఆర్కే కార్యక్రమంలో చేసిన అత్యంత అవమానకర, దూషణాత్మక, అసత్య, దురుద్దేశ పూర్వక వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలు ప్రసారం అయ్యాయి యని మాజీ ఎమ్మెల్యే ఉషశ్రీ చరణ్ తెలిపారు. వాటిని తాను యూట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాలలో చూడడం ద్వారా నాకు తెలిసినది అని, కావున సదరు వీడియో లకి సంబంధిత వ్యక్తుల పై చట్టపర మైన చర్యలు తీసుకోవాలని డీఎస్పీ కోరారు.

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకుని, పూర్తిగా ఆధార రహిత మైన, అసత్య మైన, దూషణాత్మక వ్యాఖ్యలు చేయబడ్డాయి. ఈ ప్రసారం బాధ్యతాయుత మైన జర్నలిజం ప్రమాణాలకు విరుద్ధంగా ఉండి, ప్రజల్లో తప్పుదారి పట్టించే విధంగా, వ్యక్తుల గౌరవాన్ని దెబ్బతీయడానికి ఉద్దేశపూర్వకంగా రూపొందించబడినదని స్పష్టంగా తెలుస్తోందిని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలను వెన్నెముక లేని బ్యాచ్ గా అభివర్ణించడం, అలాగే వారు ఏవైనా అసంబద్ధ మైన వ్యాఖ్యలను కూడా అంధంగా నమ్మే వ్యక్తులుగా చూపించడం జరిగింది. అంతే కాకుండా రేపు జగన్ మోహన్ రెడ్డి మీ భార్యలు, మీ భార్యలు కారు అని చెప్తే గుడ్డిగా నమ్మేసి కట్టుకున్న దాన్ని చెల్లిగా భావించి పెళ్లి సంబంధాలు చూడడానికి కూడా వెరవని వెన్నెముక లేని బ్యాచ్ వైసీపీలో తయారయిందని రాధాకృష్ణ అన్న మాటలు అత్యంత అవమానకర మైన, సామాజికంగా అసహ్యకర మైన వ్యాఖ్యలు చేయడం ద్వారా వ్యక్తిగత గౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీయడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా మహిళలను అవమానకరంగా, అసభ్యంగా అగౌరవకరంగా చూపించే విధంగా ఉన్నాయన్నారు. ఈ విధమైన వ్యాఖ్యలు మహిళలను ఒక వస్తువుగా చూపిస్తూ, వారి వ్యక్తిత్వం, గౌరవం, సామాజిక స్థాయిని దిగజార్చేలా ఉన్నాయి. ఇలాంటి వ్యాఖ్యలు సమాజంలో మహిళల పట్ల అవమాన భావనను పెంపొందించడమే కాకుండా, లింగ సమానత్వ సూత్రాలకు విరుద్ధంగా ఉండి, ప్రజలలో తప్పు సందేశాన్ని పంపించే ప్రమాదం కలిగిస్తాయి అన్నారు. కాబట్టి, ఈ వ్యాఖ్యలు మహిళల గౌరవాన్ని అవమానపరచే విధంగా ఉండి ఇంకా, పార్టీ నాయకత్వాన్ని కార్యకర్తలను బుద్ధి జ్ఞానం లేని వారు, పిచ్చివాళ్ళ సమూహం వంటి పదజాలంతో దూషించడం జరిగింది. ఈ విధమైన వ్యాఖ్యలు పూర్తిగా అసత్యమైనవి, ఆధార రహిత మైనవి, ప్రజల్లో ద్వేషం, అపోహలు, అవమానం కలిగించే విధంగా ఉన్నాయి.

కావున, ఈ కార్యక్రమాన్ని రూపొందించిన ఏబిఎన్ ఆంధ్రజ్యోతి వేమూరి రాధాకృష్ణ, తత్సంబధిత యాంకర్, దానికి అనుమతి ఇచ్చిన ఎడిటర్, మేనేజ్‌మెంట్ అందరూ ఈ నేరానికి బాధ్యులు. వారు తగిన పరిశీలన లేకుండా, ధృవీకరణ లేకుండా, ఉద్దేశపూర్వకంగా ఈ విధమైన దూషణాత్మక కంటెంట్‌ను ప్రసారం చేయడం ద్వారా చట్టాన్ని ఉల్లంఘించారని వివరించారు. ఈ కార్యక్రమం డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో కూడా విస్తృతంగా ప్రచారం కావడం వల్ల, ఈ దూషణాత్మక వ్యాఖ్యలు మరింత విస్తృతంగా ప్రజల్లో వ్యాప్తి చెందుతూ, ప్రజల మధ్య విభేదాలు, శాంతి భద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉంది. అందువల్ల, మీరు ఈ ఫిర్యాదును పరిగణన లోకి తీసుకొని, పై పేర్కొన్న సెక్షన్ల కింద సంబంధిత యాంకర్, ఎడిటర్, మేనేజ్‌మెంట్, ఇతర బాధ్యుల పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, సమగ్ర విచారణ జరిపి, చట్టపర మైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, ఈ దూషణాత్మక కంటెంట్‌ను అన్ని వేదికల నుండి తొలగించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరిన మాజీ మంత్రి, సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, పలు మండలాల కన్వీనర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు,తదితరులు.

# పోషణ పక్వాడ ద్వారా పిల్లలకు ఆరోగ్యకర భవిష్యత్తు.



కార్యక్రమ పోస్టర్ ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్

**విశాఖపట్నం, పెన్ సత్తా, ఏప్రిల్ 09:** మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 9 నుంచి 23 వరకు నిర్వహించనున్న "8వ పోషణ పక్వాడ" కార్యక్రమం పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ సంబంధిత అధికారులతో కలిసి గురువారం తన ఛాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల మొదటి 6 సంవత్సరాల జీవన విధానంలో సానుకూల మార్పు తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా గర్భధారణ నుంచి 2 సంవత్సరాల వరకు ఉండే తొలి 1000 రోజులు శిశువుల శారీరక, మానసిక అభివృద్ధికి అత్యంత కీలకమని, ఈ దశలో సరైన పోషకాహారం, సంరక్షణ అందించడం ద్వారా పిల్లల భవిష్యత్తును మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు. కుటుంబాలు, సమాజంలో ఆరోగ్యకరమైన అలవాట్ల పై అవగాహన పెంపు, చిన్నపిల్లల మెదడు అభివృద్ధికి అవసరమైన చర్యల పై దృష్టి సారించడం, అలాగే "జన్ ఆందోళన్" రూపంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాలని ఆయన వివరించారు. ముఖ్యంగా ఈ ఏడాది పురుషుల భాగస్వామ్యానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా తల్లిదండ్రులిద్దరూ కలిసి పిల్లల సంరక్షణలో భాగస్వాములు కావాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. పోషణ పక్వాడలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ స్థాయిలో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సుపోషిత జనని-స్వస్థ శిశు అనే అంశంపై తల్లి, శిశు పోషణ పై అవగాహన కార్యక్రమాలు, తండ్రుల కోసం ప్రత్యేక వర్క్‌షాపులు, సూపర్ డాడ్ రెసిపీ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అదే విధంగా జంక్ ఫుడ్ ఫ్రీ కమ్యూనిటీ లక్ష్యంగా నుక్కడ్ నాటకాల ద్వారా ప్యాకెట్ ఆహారాల దుష్ప్రభావాల పై అవగాహన కల్పించడం, స్వాప్ ది స్నాక్ వంటి కార్యక్రమాల ద్వారా ఆరోగ్యకర ఆహారపు అలవాట్లను కూడా ప్రోత్సహించనున్నట్లు పేర్కొన్నారు. 3 నుంచి 6 సంవత్సరాల పిల్లల కోసం ఆటల ద్వారా నేర్చుకోవడం కార్యక్రమాలు, "టాయ్-అ-థాన్" వంటి పోటీలు, "స్టోరీ టైమ్ విత్ పాపా" వంటి కార్యక్రమాలు పిల్లల మానసిక ఉత్తేజాన్ని పెంచేందుకు దోహదపడతాయని అన్నారు. పిల్లలలో స్క్రీన్ టైమ్ తగ్గించడం, అంగన్‌వాడీ కేంద్రాలను మరింత ప్రభావవంతంగా తీర్చిదిద్దడం కోసం సమాజం నుంచి సహకారం అవసరమని కలెక్టర్ పిలుపు నిచ్చారు. ప్రత్యేక కార్యాచరణతో సంబంధిత అధికారులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

కార్యక్రమంలో వుమెన్ & చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ పీడీ రామలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధిలో 'ప్రత్యేక' ముద్ర కనిపించాలి ప్రత్తిపాటి.

- **ప్రత్యేకాధికారుల పాలనలో ప్రజలకు ఏ లోటూ ఉండకూడదు.**
- **అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యాన్ని సహించను.**
- **ఎంపీడీవోలకు మార్గ నిర్దేశం చేసిన మాజీమంత్రి.**
- **గ్రామాల అభివృద్ధి పై అధికారయంత్రాంగంతో ప్రత్తిపాటి సమీక్ష.**



**చిలకలూరిపేట, పెన్ సత్తా, ఏప్రిల్ 09:** నియోజకవర్గ వ్యాప్తంగా పల్లెల అభివృద్ధిలో అధికారయంత్రాంగం చురుకైన పనితీరు కనపరచాలని, సర్పంచుల పదవీకాలం ముగిసి, గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన మొదలైన నేపథ్యంలో, ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. మూడు మండలాల ఎంపీడీవోలు, సచివాలయ సిబ్బందితో పల్లెల అభివృద్ధి పై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.

పంచాయతీ నిధుల్ని మౌలిక వసతుల కల్పనకే వినియోగించండి,

వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పల్లెవాసులకు తాగునీటి కష్టాలు లేకుండా చూడాలని, గ్రామాలకు సురక్షిత నీరు అందించే చెరువుల్ని నీటితో నింపాలని, వేసవి ముగిసేవరకు ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తడానికి వీల్లేదని ప్రత్తిపాటి అధికారులకు సూచించారు. అదే విధంగా ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజా ప్రతినిధుల కంటే వేగంగా స్పందించాలన్నారు. రోడ్లు, కాలువల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణ, వైద్యసేవల అందజేతలో ఎలాంటి తాత్సారం లేకుండా సకాలంలో స్పందించాలన్నారు. పంచాయతీల్లో నిధుల వివరాల పై అధికారుల్ని ఆరాతీసిన ప్రత్తిపాటి, ఉన్న కొద్దిపాటి నిధుల్ని మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులకు మాత్రమే వెచ్చించాలని స్పష్టంచేశారు. ఈ విషయంలో అధికారుల నిర్లక్ష్యాన్ని, అలసత్వాన్ని సహించబోనని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చే సమస్యల్లో ముఖ్య మైన వాటిని గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, పల్లెల అభివృద్ధిలో ప్రత్యేక ముద్ర కనిపించాలని ప్రత్తిపాటి చెప్పారు. సచివాలయ సిబ్బంది పనితీరు మెరుగుపడాలి.

గ్రామాల అభివృద్ధి ప్రణాళికాబద్ధంగా జరగాలని, ప్రజా విజ్ఞప్తులు, సూచనల్ని యంత్రాంగం తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని, ఎలాంటి నిర్లక్ష్యాన్ని, అలసత్వాన్ని సహించేది లేదని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల పనితీరు, లక్ష్యాల సాధనలో అధికారులు, సిబ్బంది పోటీపడి పనిచేయాలన్నారు. సచివాలయ వ్యవస్థ పనితీరు మెరుగుపడాలని, సిబ్బంది పనితీరుపై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, ఇకపై అలాంటి వాటిని ఉపేక్షించేదిలేదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. ప్రభుత్వ వేగానికి తగినట్టు, సిబ్బంది కూడా వేగం పెంచాలన్నారు. వేగవంత మైన పారదర్శక పనితీరుతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధిలో ముందంజలో నిలపాల్సిన బాధ్యత ప్రత్యేకాధికారులదే అని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మూడు మండలాల ఎంపీడీవోలు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలి కలెక్టరు విజయ క్రిష్ణన్





ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలి.

**అనకాపల్లి, పెన్ సత్తా, ఏప్రిల్ 09:** రహదారి భద్రత పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించుటకు గుర్తించిన ప్రదేశాలలో అవసర మైన చర్యలు తక్షణమే తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి జిల్లా రహదారి భద్రతా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గత సమావేశంలో చర్చించిన విషయాల పై తీసుకున్న చర్యలు, ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యల పై జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్, జంక్షన్లు దగ్గర లైటింగు ఏర్పాటు చెయ్యాలని, స్పీడ్ బ్రేకర్లు దగ్గర రేడియం కలర్ పెయింటింగ్ వెయ్యాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు రాష్ట్ర, జాతీయ రహదారులలో జరిగిన రోడ్డు ప్రమాధాలు, ప్రమాదం వలన చనిపోయిన వారి సమగ్ర వివరాలను తెలుసుకొని కారణాలను విశ్లేషించారు. రోడ్డు ప్రమాదాలు ఏ కారణం వలన జరుగుతున్నాయో ప్రమాద స్థలానికి వెళ్లి పరిలించాలన్నారు. ప్రమాదాల వలన చనిపోయిన వారికి పరిహారం త్వరతగతిన అందేవిదంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారి ప్రమాదాలు జరిగిన వెంటనే ప్రజలు స్పందించి క్షతగాత్రులను తక్షణమే దగ్గరలోని ఆసుపత్రిలో చేర్పించి క్షతగాత్రుల వివరాలు రవాణా శాఖ అధికారులకు ఇవ్వాలని జిల్లా వైద్య శాఖ అధికారికి ఆదేశించారు. కూడళ్ల లోను, తరచు ప్రమదాలు జరిగే ప్రదేశాల వద్ద సి.సి. టి వి కెమెరాలను ఏర్పాటు చెయ్యాలని తెలిపారు. బస్ స్టాప్ లు వద్ద బస్లు ఆగే విదంగా చూడాలని, బస్ స్టాప్ లు వద్ద సి సి టి వి కెమెరాలు ఏర్పాటు చెయ్యాలని జిల్లా ప్రజా రవాణా అధికారి ప్రవీణా ని ఆదేశించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ, ప్రమాదకర రహదారులు, మలుపులు, ట్రాఫిక్ జంక్షన్ల వద్ద సరిపడా లైట్లు ఏర్పాటు చేయాలని జాతీయ రహదారి అధికారులకు ఆదేశించారు. జిల్లాలో రహదారి ప్రమాదాలను పూర్తిగా నివారించాలని, ఇందుకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం రావాలని, ఇందుకు అవసరమైన ర్యాలీలను, ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా రవాణా శాఖ అధికారి జి.మనోహర్ మాట్లాడుతూ ప్రమాదాలను పూర్తిగా నివారించేందుకు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని కృషి చేస్తామన్నారు. ఇప్పటికే హెల్మెట్ ధారణ చేయనివారిని, స్పీడ్ గా వాహనాలు నడిపే వారిని, రాంగ్ రూట్ లలో నడిపే వారిని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారిని గుర్తించి అపరాధ రుసుమును విధించడం జరుగుతుందని తెలిపారు. రహదారి భద్రతపై ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని, లారీ, ఆటో డ్రైవర్లు, ఆర్టిసి డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ యంత్రాంగం తో సమన్వయం చేసుకుంటూ అవగాహనా కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో జిల్లా రవాణా, ప్రజా రవాణా అధికారి, ప్రవీణా, నర్సీపట్నం ఆర్.డి.ఒ. వివి రమణ, డిఎంహెచ్ఓ డాక్టర్ హైమావతి, రోడ్లు భవనాలశాఖ ఇఇ ఎన్.సాంబశివరావు, డిఇఇ విద్యాసాగరరావు, డి.ఎస్పీ.లు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, పోలీసు ఇన్స్పెక్టర్లు, ఎన్ హెచ్ ఎ ఐ, మైనింగు, పరిశ్రమలు, డిఆర్డిఎ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచారయత్నం చేసిన నిందితుడి అరెస్ట్



**మాచర్ల, పెన్ సత్తా, ఏప్రిల్ 09:**సోషల్ మీడియాలో ఏర్పడిన పరిచయం కాస్తా ఓ మహిళ పై దాడి, అత్యాచార యత్నానికి దారితీసిన ఘటన మాచర్ల పట్టణంలో వెలుగుచూసింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను పల్నాడు జిల్లా పోలీస్ యంత్రాంగం గురువారం వెల్లడించింది. మాచర్ల పట్టణం లోని 13 వ వార్డుకు చెందిన ఒక మహిళకు, రాజపాలెం గ్రామానికి చెందిన నాగుల శ్రీనివాస్ (అలియాస్ సంజు, శ్రీను) అనే వ్యక్తితో సోషల్ మీడియా యాప్ ద్వారా పరిచయం ఏర్పడింది. అనంతరం ఇన్స్టాగ్రామ్ ద్వారా వీరి పరిచయం సన్నిహితంగా మారింది. ఈ క్రమంలో ఏప్రిల్ 2 వ తేదీ మధ్యాహ్నం నిందితుడు శ్రీనివాస్ ఆమె ఇంటికి వచ్చాడు. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో, నిందితుడు ఆమె పై అత్యాచారానికి ప్రయత్నించాడు. బాధితురాలు ప్రతిఘటించడంతో ఆగ్రహానికి గురైన నిందితుడు, ఆమెను తీవ్రంగా కొట్టి, కాళ్లు చేతులు కట్టేసి భయ భ్రాంతులకు గురిచేసి అక్కడి నుండి పరారయ్యాడు. ఈ ఘటన పై బాధితురాలి ఫిర్యాదు మేరకు మాచర్ల టౌన్ పోలీసులు కేసు (సీఆర్.నెం .34/2026 యు/ఎస్ 64(1), 127(2), 115(2) బిఎన్ఎస్) నమోదు చేశారు. జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ (అడ్మిన్) జె.వి. సంతోష్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టాయి. సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్, బాధితురాలి ఫోన్ డేటా ఆధారంగా నిందితుడిని గుర్తించిన పోలీసులు, ఏప్రిల్ 8 వ తేదీ ఉదయం మాచర్ల రైల్వే స్టేషన్ సమీపంలో అతడిని అదుపు లోకి తీసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి రిమాండ్ విధించారు. ఎటు వంటి స్పష్ట మైన ఆధారాలు లేనప్పటికీ, అత్యంత వేగంగా స్పందించి నిందితుడిని పట్టుకున్న మాచర్ల పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు. సోషల్ మీడియాలో అపరిచితులతో పరిచయాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా పోలీసులు సూచించారు.

# గంటల వ్యవధి లోనే మిస్సింగ్ బాలిక ఆచూకీ లభ్యం

కేడీపేట పోలీసుల సత్వర స్పందన.

**నర్సీపట్నం, పెన్ సత్తా, ఏప్రిల్ 09:** నర్సీపట్నం రూరల్ సర్కిల్ పరిధి లోని కేడీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం అదృశ్యమైన ఒక బాలికను పోలీసులు అత్యంత వేగంగా స్పందించి సురక్షితంగా గుర్తించారు. కేసు నమోదైన కేవలం మూడు గంటల్లోనే బాలిక ఆచూకీ కనిపెట్టి, తల్లిదండ్రుల చెంతకు చేర్చడం పోలీసుల సమర్ధతకు నిదర్శనంగా నిలిచింది. సంఘటన వివరాలు ఈ విధంగా : ఈ రోజు ఉదయం సుమారు 8:30 గంటలకు బాలిక మిస్సింగ్ అయినట్లు తల్లిదండ్రుల నుండి ఫిర్యాదు అందింది. నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు, నర్సీపట్నం రూరల్ సి.ఐ. రేవతి పర్యవేక్షణలో, కేడీపేట ఎస్సై రిషికేష్ రావు తన సిబ్బందితో కలిసి తక్షణమే రంగం లోకి దిగారు. ఈ ఆపరేషన్ కోసం మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. పోలీసు బృందాలు క్షేత్రస్థాయిలో గాలిస్తూనే, మరో వైపు సాంకేతిక సమాచారాన్ని విశ్లేషించి సమన్వయంతో వ్యవహరించారు. ఈ క్రమంలో బాలిక తూర్పు గోదావరి జిల్లా గండిపేట ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారు. తక్షణమే అక్కడికి చేరుకుని బాలికను సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆమెను సురక్షితంగా తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించి, వారికి భరోసా కల్పించారు.

?సకాలంలో స్పందించి, చాక చక్యంగా వ్యవహరించి గంటల వ్యవధి లోనే కేసును ఛేదించిన నర్సీపట్నం రూరల్ సి.ఐ. రేవతమ్మను, కేడీపేట ఎస్సై రిషికేష్ రావు, సిబ్బందిని డీఎస్పీ పి.శ్రీనివాస రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పోలీసుల విజ్ఞప్తి. పిల్లలు అదృశ్యమైనా లేదా అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించినా ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి అని కోరారు. ప్రజల అప్రమత్తత, సత్వర సమాచారం కేసుల ఛేదనలో పోలీసులకు మరింత బలాన్నిస్తుందన్నారు.



# ఎమ్మెల్యే యార్లగడ్డ చొరవతో రామాలయ నిర్మాణానికి స్థలం కేటాయింపు.



**గన్నవరం, పెన్ సత్తా, ఏప్రిల్ 09:** మండలం లోని కేసరపల్లి గ్రామ పంచాయతీ పరిధి లోని వెంకట నరసింహపురం కాలనీ గ్రామస్తుల చిరకాల కోరిక నెరవేరింది. కాలనీలో రామాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ను కలిసి గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు. గ్రామస్తుల విన్నపం పై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టించారు. ఆయన ఆదేశాలతో తహశీల్దార్ నేతృత్వంలో రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. పరిశీలనలో వెంకట నరసింహపురం కాలనీ లోని ఎల్పీ నంబర్-7 లో మొత్తం 0.65 సెంట్ల భూమి ప్రభుత్వ గ్రామ కంఠంగా నమోదై ఉన్నట్లు గుర్తించారు. ఇందులో ఇప్పటికే కొంత భాగంలో గ్రామ సచివాలయం, విలేజ్ క్లినిక్ నిర్మాణాలకు భూమి వినియోగంలో ఉన్నట్లు అధికారులు గుర్తించి మిగిలిన ఖాళీ భూమిని పరిశీలించిన అనంతరం, అందులో 0.05 సెంట్ల విస్తీర్ణాన్ని రామాలయ నిర్మాణానికి అనుకూలంగా గుర్తించి అధికారికంగా కేటాయించారు. ఈ స్థలం తూర్పు వైపున 40 అడుగుల పంచాయతీ బజారు, దక్షిణం వైపున 18 అడుగుల రహదారి కలిగి ఉండటంతో ఆలయ నిర్మాణానికి అనువుగా ఉందని అధికారులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో త్వరితగతిన స్థలం కేటాయింపునకు చర్యలు తీసుకోవడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా నెల పండగ చాటింపు కార్యక్రమం





**అనకాపల్లి, పెన్ సత్తా, ఏప్రిల్ 09:**ఉత్తరాంధ్ర ఇలవేల్పు, గవరపాలెంలో వెలిసిన నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో అమ్మవారి నెల పండగ చాటింపు గురువారం నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ముందుగా అమ్మవారి సన్నిధిలో ఘటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ నెల 16,17 తేదీల్లో జరగబోవు నెల పండగ జాతర, నెల పండుగ శుక్రవారం అమావాస్య సందర్భంగా పండగ చాటింపు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్, ఆలయ ధర్మకర్తలు

సూరే సతీష్, దాడి రవికుమార్

పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రఘు మేడ్జ్ పాఠశాల గుర్తింపును రద్దు చేయండి.

**ధర్మవరం, పెన్ సత్తా, ఏప్రిల్ 09:**పట్టణంలో అక్రమ ప్రచారాలు విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు ఆడుతున్న రఘు మేడ్జ్ ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకొని, గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్. ధర్మవరం పట్టణంలో రఘు మేడ్జ్ స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఆర్డీవో కార్యాలయం వరకు పి ఎస్ యు ఎ ఐ ఎస్ బి ఎ ఐ ఎస్ ఓ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఏవో కుప్రాకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం పి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర, ఏఐఎస్బి రాష్ట్ర కార్యదర్శి పోతలయ్య, ఏఐఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం కాకమునుపే పట్టణంలో, పరిసర ప్రాంతాలలో అనుమతి లేకుండా ప్రచార బ్యానర్లు ఏర్పాటు చేసి, రంగు రంగుల కరపత్రాలు పంచుతూ ఇంటింటి ప్రచారాలు నిర్వహిస్తున్నారు. అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారు అనుమతులు లేనటువంటి కోర్సుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తూ మోసపూరిత ప్రకటనలు చేస్తున్నారు. ఈ విషయం పై మండల విద్యాశాఖ అధికారి కి వినతిపత్రం అందజేయడం జరిగింది. అలాగే పట్టణంలో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన బ్యానర్లను తొలగించాలని మున్సిపల్ అధికారులకు కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. అయితే ఇప్పటి వరకు సంబంధిత అధికారులు శాఖపర మైన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని తెలియజేశారు కావున రెవెన్యూ అధికారులు విద్యార్థుల భవిష్యత్తును అండకారుణ్యంలో నెట్టకుండా విద్యార్థుల భవిష్యత్తును కాపాడి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని విద్యార్థి సంఘాలు నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి, సురేష్, గణేష్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.





# సందడిగా సర్పంచులు పాలకవర్గ సభ్యుల సన్మానం







**నక్కపల్లి, పెన్ సత్తా, ఏప్రిల్ 09:** మండలంలో పలు గ్రామాల్లో గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, పాలకవర్గ సభ్యుల సన్మాన కార్యక్రమం గురువారం సందడిగా జరిగాయి. కాగిత, సిహెచ్ బి అగ్రహారం తదితర గ్రామాల్లో గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులకు పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ అధికారులు ఘనంగా సత్కరించారు. ప్రతి ఒక్కరికి పుష్పగుచ్ఛాలు అందించి సాలువాలు, మెమొంటోలతో అభినందించారు. ఈ సందర్భంగా ఐదేళ్ల పదవీకాలంలో గ్రామ సర్పంచ్, పాలవకవర్గ సభ్యులు అందించిన సేవలను కొనియాడారు. పాలకవర్గ బాధ్యతలు చేపట్టిన వెంటనే రెండేళ్ల పాటు కరోనా వల్ల గ్రామపంచాయతీలకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ గ్రామాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన పాలకవర్గానికి స్థానికులు ధన్యవాదాలు తెలియజేశారు. కాగిత గ్రామ పంచాయతీలో సర్పంచ్ రాజేష్ ఆధ్వర్యంలో గతంలో ఇక్కడ పనిచేసిన సచివాలయ సిబ్బందికి, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బందిని ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇన్చార్జ్ ఎంపీడీవో చలపతిరావు, మండల పరిపాలన అధికారి సీతారామరాజు లను సర్పంచ్ రాజేష్ సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చిన్నమనాయుడు, కాగిత ఎంపిటిసి ఆకిటి గోవిందరావు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళలను అవమానించిన ఏబీఎన్ ఎండి రాధాకృష్ణను అరెస్ట్ చేయాలి

* నక్కపల్లి పోలీస్ స్టేషన్లో వైసిపి శ్రేణులు ఫిర్యాదు






**నక్కపల్లి, పెన్ సత్తా, ఏప్రిల్ 09 :** మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు, కథనాలు ప్రచురించిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండి వేమూరి రాధాకృష్ణను అరెస్టు చేయాలంటూ నక్కపల్లి పోలీస్ స్టేషన్ లో వైయస్సార్ సిపి నాయకులు ఫిర్యాదు చేశారు. మండల కేంద్రం నక్కపల్లి లో వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులతో మండల వైఎస్ఆర్సిపి నాయకులు గురువారం నక్కపల్లి సి ఐ జె. మురళికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జోగులు మాట్లాడుతూ మహిళలను కించపరుస్తూ ఏబీఎన్ రాధాకృష్ణ తన పత్రికలలోరాసిన నీచమైన రాతలను తీవ్రంగా ఖండించారు. రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలు వైసిపి మహిళలకు మాత్రమే కాకుండా యావత్ మహిళలోకాన్ని అవమానించినట్టేనన్నారు. మహిళల పట్ల ఇలాంటి వ్యాఖ్యానాలు చేసిన వ్యక్తిని వారి యొక్క మీడియాను కూటమి నాయకులు ఖండించకపోగా సమర్థించడం సభ్య సమాజానికి సిగ్గుచేటు అన్నారు. జర్నలిజం ముసుగులో ఇటువంటి నీచమైన చర్యలకు పాల్పడుతున్న ఏబీఎన్ రాధాకృష్ణపై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీలు





**నక్కపల్లి, పెన్ సత్తా, ఏప్రిల్ 09:** గ్రామ పంచాయితీల పదవీకాలం ముగియడంతో పంచాయతీల పాలన ప్రత్యేక అధికారుల చేతులకు వెళ్ళింది. గ్రామ సర్పంచులు, పాలకవర్గ సభ్యుల పదవీకాలం ఈనెల 2వ తేదీతో ముగిసింది. దీంతో గ్రామ పంచాయతీల పరిపాలన నిర్వహణను ప్రభుత్వం ప్రత్యేక అధికారులకు అప్పగించింది. ఒక్కొక్క మండల స్థాయి అధికారులకు 3 నుండి 4 గ్రామ పంచాయితీల నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. దీనిలో భాగంగా గురువారం మండల పరిషత్ పరిపాలన అధికారి డి సీతారామరాజు కాగిత, న్యాయంపూడి, వేంపాడు తదితర గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

## గొల్లపల్లి-చీర్కపల్లి రిజర్వాయర్‌కు వ్యతిరేకంగా రైతుల దీక్ష విరమణ





**పెన్ సత్తా, ఏప్రిల్ 09 : వనపర్తి జిల్లా ప్రతినిధి** ఏదుల మండలం పరిధిలోని గొల్లపల్లి–చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి వ్యతిరేకంగా ధర్నా చేస్తున్న రైతులతో మాజీ మంత్రి హరీష్ రావు చర్చించి, వారి దీక్షను విరమింపజేశారు.

ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, ఇది రాజకీయాల కోసం చేసే దీక్ష కాదని, రైతుల హక్కుల కోసం జరుగుతున్న పోరాటమని తెలిపారు. గతంలో అరవై ఏళ్లలో కేవలం 25 రిజర్వాయర్లు మాత్రమే నిర్మించగా, బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది ఏళ్లలో 65 టీఎంసీల సామర్థ్యంతో అనేక ప్రాజెక్టులు పూర్తి చేసిందని అన్నారు.

పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో ముఖ్యమైన భాగాన్ని తమ ప్రభుత్వం పూర్తి చేసిందని, ప్రస్తుతం చిన్న పనులు కూడా పూర్తి చేయలేకపోతున్నారని ప్రభుత్వంపై విమర్శలు చేశారు. మూడు సీజన్లు వృథా కావడంతో సుమారు 50 టీఎంసీల నీరు నిల్వ చేసే అవకాశం కోల్పోయామని అన్నారు.

గొల్లపల్లి–చీర్కపల్లి రిజర్వాయర్ అవసరం లేదని, ఏదుల నుంచే నీరు పారే పరిస్థితి ఉందని ముందుగానే చెప్పామని తెలిపారు. కమీషన్ల కోసం ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకురావడం సరికాదని హెచ్చరించారు.

పాలమూరు ప్రాంత అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని, వలసలు తగ్గి, ప్రాంతం పచ్చని రంగు దాల్చిందని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు.

రుణమాఫీ 100 శాతం పూర్తయితే తాను రాజీనామా చేయడానికి సిద్ధమని, కాకపోతే ప్రభుత్వ నాయకులు కూడా బాధ్యత వహించాలని సవాల్ విసిరారు. రైతుల భూములను కాపాడేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని స్పష్టం చేశారు.

శ్రీనివాస్ గౌడ్ విమర్శలు

మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, రెండున్నర ఏళ్లుగా మోటార్లు సక్రమంగా నడపడం లేదని, వట్టెం పంపులు మునిగినా పట్టించుకోలేదని ఆరోపించారు. ఎస్ఎల్‌బీసీ ఘటనలో కూడా నిర్లక్ష్యం చూపించారని అన్నారు. కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసం గొల్లపల్లి–చీర్కపల్లి రిజర్వాయర్‌ను నిర్మించాలనుకుంటున్నారని విమర్శించారు.

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలు

బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోలేదని, దానిని కావాలనే కూల్చివేశారని ఆరోపించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిది





మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సర్పంచ్ జువ్వి నరసింహ

**చౌటుప్పల్ మండల పెన్ సత్తా, ఏప్రిల్ 09 :**చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన జంగం సత్తమ్మ, ముటుకులోజు శ్రీనివాస చారి కి మునుగోడు అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ జువ్వి నరసింహ సమక్షంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య, జువ్వి నరసింహ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదని అన్నారు. ప్రభుత్వ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు ఊదరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐతరాజు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపుర లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ ఆవులు నరసింహారావు.



**చింతకాని పెన్ సత్తా, ఏప్రిల్ 09 :** ప్రతినిధి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని గురువారం బస్వా పురం గ్రామంలో ప్రారంభించారు. సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సంకల్పంతో ప్రభుత్వ ఏర్పాటు చేసిందని గ్రామ సర్పంచ్ ఆవుల నరసింహారావు వారు మాట్లాడుతూ రైతులకి గిట్టుబాటు ధర కల్పిస్తూ ఒక్కొక్క కింటాకి 2400 రూపాయలు మద్దతు ధరలు చెల్లిస్తూ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వానికి రైతులు అభినందనలు ఉన్నారని వారన్నారు కౌలు రైతులకు కూడా ఎలాంటి ఇబ్బందులు పడకుండా పట్టాదారు పాస్ పుస్తకం అకౌంట్ జత చేసి అందించిన మొక్కజొన్న ధాన్యాన్ని అమ్ముకోవచ్చని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే..
## కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలకు విసిగి వేసారిన ప్రజలు..

**పెన్ సత్తా, ఏప్రిల్ 09 :**ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్...

ఏప్రిల్ 19న ఖమ్మంలో మినీ ప్లీనరి..హాజరుకానున్న తన్నీరు హరీష్ రావు..

ఖమ్మం నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాసంలో జరిగింది.

ఈ సమావేశంలో పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ దాటికి తట్టుకోలేక అధికార పార్టీ సస్పెండ్ చేసే స్థాయికి దిగజారిందని ఏద్దేవా చేశారు.

కాంగ్రెస్ ఇచ్చిన 6గ్యారంటీలు హామీలు నెరవేర్చలేక బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులను తమ పనులుగా చూపించుకుంటూ ప్రజలను మభ్య పెడుతున్నారు.

గత ఎన్నికల్లో వ్యక్తిత్వ హననం చేసి రెండు మూడు రోజులు ముందుగా వచ్చి అధికారం లోకి వచ్చారు.కేసీఆర్ గారి మీద నా మీద చెడు ప్రచారం చేసి పబ్బం గడుపుకున్నారు నిజం నవాబ్ కాలంలో ఖాసీం రిజ్వి లాగా పాలించారు అన్నారు.ఇప్పుడు వెలుగుమట్లను గాజాగా చేశారని దుయ్యబట్టారు.

మట్టి గుట్టలు అమ్ముకున్నాడని ఎన్నో నిందలు వేశారు మరి ఇప్పటి వరకు ఏమి నిరూపించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత గుట్టలన్ని మాయం అయ్యాయి దానికి ఏమి సమాధానం చెపుతారు అని డిమాండ్ చేసారు.

మన రాష్ట్రంలో చేసింది ఏమి లేదు కేరళ వెళ్ళి నేను మీకు అండగా ఉంటా అన్న రేవంత్ రెడ్డికి కేరళ సీఎం పినరాయి విజయన్ గట్టి బుద్ధి చెప్పారు. మన ఖమ్మం వెలుగుమట్ల ఇళ్ళు కూల్చడం దారుణం అని విజయన్ ట్విట్టర్ లో కూడా పోస్ట్ చేశారు.

1/70 లో ఉన్న భూములు కూడా మంత్రులు ఎలా కొనుకొన్నారు.

హైదరాబాద్ చుట్టూ భూములు ఆక్రమించుకుంటూ పేదలను పెద్దవారిని ఎవరిని వదలకుండా రౌడీలతో బెదిరిస్తున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర ఏళ్ళు అయింది వచ్చి ఒరగబెట్టింది ఏమి ప్రజలకు అర్థం అయింది..వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే..అని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు.

కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జీ సి కృష్ణ, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,టేకులపల్లి మాజీ సొసైటీ అధ్యక్షుడు బీరెడ్డి నాగచంద్రారెడ్డి,

కార్పొరేటర్ మక్బుల్,దండా జ్యోతిరెడ్డి,పల్లా రోజ్లీనా,కూరాకుల వలరాజు,బుర్రి వెంకటేశ్వర్లు, మాటేటి నాగేశ్వరరావు, శీలంశెట్టి వీరభద్రం,మండల అధ్యక్షుడు వీరు నాయక్,మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిన్ని కోటేశ్వరరావు,

మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి,పోట్ల శ్రీకాంత్,సిరిపురపు సుదర్శన్,ఎర్రా అప్పారావు,కోప్పుర నరసింహారావు,వల్లభనేని రామారావు,నగర మైనారిటీ అధ్యక్షుడు షంసుద్దీన్,ప్రచార కార్యదర్శి షకీనా,సర్పంచ్ కొంటెముక్కల వెంకటేశ్వర్లు, పెంట్యా,మూర్తి,మాటేటి కిరణ్,ధనలక్ష్మి, మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపిటిసిలు నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొ. జయశంకర్ బడి బాట కార్యక్రమం విజయవంతంగా ప్రారంభం

**ఆత్మకూరు యం పెన్ సత్తా, ఏప్రిల్ 09::**పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొ. జయశంకర్ బడి బాట కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

ఈ సందర్భంగా ఆత్మకూర్ గ్రామ సర్పంచ్ శ్రీమతి బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ గారు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు, నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి చదివించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పుస్తకాలు, యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజనం మరియు ఇతర సదుపాయాలు విద్యార్థులకు అందుతున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో , వీజూా కే. మహాదేవ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్ గ్రామ కార్యదర్శి శేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు, ఎతీం జిల్లా నాయకులు కోరే బిక్షపతి, బిల్ కలెక్టర్ సుదర్శన్ కారోబార్ కిష్టయ్య,మల్గా క్రాంతి గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నారీశక్తిని బలోపేతం చేద్దాం

నారీశక్తిని బలోపేతం చేద్దాం అంటూ తన అధికారిక వెబ్‌సైట్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ గురువారం ఒక బ్లాగ్ చేశారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే చట్టాన్ని త్వరితగతిన అమల్లోకి తెచ్చేందుకు ఉద్దేశించిన బిల్లు ఆమోదానికి ఏప్రిల్ 16 నుంచి చారిత్రక పార్లమెంటు సెషన్ జరగబోతోందని ఆయన తెలిపారు. మూడు రోజుల పాటు (ఏప్రిల్ 18 వరకు) ఈ సెషన్ వేదికగా చేయనున్న శాసనపరమైన ప్రక్రియల గురించి ఎంత చెప్పినా తక్కువేనన్నారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే నారీశక్తి వందన్ అధినియం (106వ రాజ్యాంగ సవరణ చట్టం - 2023) కోట్లాది భారతీయ వనితల ఆకాంక్షలకు ప్రతిరూపమని మోదీ అభివర్ణించారు. మహిళలు పురోగమిస్తేనే సమాజం పురోగమిస్తుందనే భారతీయ నాగరికతా స్ఫూర్తికి ఎప్పటినుంచో మార్గదర్శకంగా ఉన్న ఒక సూత్రానికి ఈ చట్టం ప్రతీకగా నిలుస్తుందన్నారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని త్వరితగతిన అమల్లోకి తెచ్చేందుకు ప్రభుత్వం, పార్టీలు, వ్యక్తులకు అతీతంగా ఐక్యతా భావనతో, బాధ్యతాయుత వైఖరితో సహకారాన్ని అందించాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. నారీశక్తి బలోపేతానికి ఈ చట్టం అమలు అత్యవసరమని ఆయన చెప్పారు. దేశ ప్రయోజనాలు, భావితరాల బంగారు భవిష్యత్, ప్రజాస్వామిక - రాజ్యాంగ విలువల బలోపేతం కోసం మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంటు ఆమోదం అవసరమన్నారు. దేశ వికాసానికి దోహదపడే నారీశక్తిని బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మోదీ పేర్కొన్నారు. ఒక ప్రజాస్వామిక వ్యవస్థలోని నిజమైన బలం, కాలక్రమేణా పరిణామం చెంది మరింత సమ్మిళితం కాగల దాని సామర్థ్యంలోనే దాగి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.



మహిళల భాగస్వామ్యంతో జన జీవితాలు సుసంపన్నం

భారత జనాభాలో సగం మంది ఉన్న మహిళలు అందిస్తున్న సేవలు అపారమైనవని, అమూల్యమైనవని ప్రధాని కొనియాడారు. నేడు ప్రతీ రంగంలోనూ భారతీయ మహిళలు అద్భుతమైన విజయాలను సాధిస్తున్నారని తెలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీ నుంచి స్టార్టప్‌ల దాకా, క్రీడల నుంచి సాయుధ దళాల దాకా, సంగీతం నుంచి కళల దాకా భారతదేశ ప్రగతిలో మహిళలు అగ్రగామిగా నిలుస్తున్నారని మోదీ పేర్కొన్నారు. గత కొన్ని దశాబ్దాలలో భారతీయ మహిళలకు విద్యా వనరులు, ఆరోగ్య వసతులు, ఆర్థిక సదుపాయాలను పెద్దఎత్తున అందుబాటులోకి తెచ్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. వాటన్నింటి ఫలితంగా ఆర్థిక, సామాజిక వ్యవహారాల్లో మహిళల భాగస్వామ్యం చాలావరకు పెరిగిందన్నారు. కానీ రాజకీయాలు, చట్టసభల్లో మాత్రం మహిళల ప్రాతినిధ్యం జనాభాకు సరిసమాన స్థాయిలో లేకుండా పోవడం అనేది దురదృష్టకర అంశమని ప్రధాని తెలిపారు. ఒకవేళ ప్రభుత్వ పాలనలో, నిర్ణయాలలో మహిళల భాగస్వామ్యం పెరిగితే వారు తమ అనుభవాలు, ఆలోచనలతో జన జీవితాలను సుసంపన్నం చేసి, పాలనలో నాణ్యతను పెంచుతారని మోదీ చెప్పారు.

**వాయిదా వద్దు- 2029 నుంచే అమలు**

"2029లో జరగనున్న లోక్‌సభ, వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నుంచి మహిళా రిజర్వేషన్ బిల్లును అమల్లోకి తేవడం తప్పనిసరి. ఈ బిల్లు అమలుపై పార్లమెంటు ఆమోదాన్ని పొందే ప్రయత్నాన్ని వాయిదా వేయడం అంటే, అసమానతలను ఇంకా పొడిగించడమే అవుతుంది. భారత్ వికసిస్తున్న ఈ తరుణంలో, దేశ జనాభాలో సగ భాగం ఉన్న మహిళలకు చట్టసభల్లో అవకాశాలు పెరగాలి. తద్వారా మహిళా వికాసంపై భారత్ నిబద్ధతకు గౌరవం లభిస్తుంది. భారత ప్రజాస్వామ్యంలో మహిళలకు అవకాశాలను పెంచడం ద్వారా దాన్ని మరింత జవాబుదారీగా, భవిష్యత్ అవసరాలను తీర్చేదిగా తీర్చిదిద్దుకుందాం. ప్రజాస్వామిక సంస్థల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు గత కొన్ని దశాబ్దాల్లో నాటి ప్రభుత్వాలు కూడా చాలానే ప్రయత్నాలు చేశాయి. ఇందుకోసం వివిధ కమిటీలను ఏర్పాటు చేశారు. బిల్లుల ముసాయిదాలను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. కానీ వాటికి ఎన్నడూ పార్లమెంటు ఆమోదం లభించలేదు. కానీ చట్టసభల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచే అంశంపై అన్ని రాజకీయ పక్షాల్లో ఏకాభిప్రాయం అదే విధంగా కొనసాగింది. ఈక్రమంలోనే 2023 సెప్టెంబరులో నారీశక్తి వందన్ అధినియం చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. ఆ చారిత్రక ఘట్టం చోటుచేసుకున్న రోజు నా జీవితంలో చాలా ప్రత్యేకమైనదిగా భావిస్తున్నాను" అని ప్రధాని మోదీ బ్లాగ్‌లో రాశారు.

**సమసమానత్వ భావనకు ఆచరణ రూపు**


"మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అనేవి భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమైన అంశం. దీన్ని అమల్లోకి తెస్తే మన దేశం సమసమానత్వ భావనకు ఆచరణ రూపును ఇచ్చినట్టు అవుతుంది. భారత రాజ్యాంగ స్ఫూర్తికి ఆచరణ రూపాన్ని ఇవ్వడం మనందరి బాధ్యత. దేశ భవిష్యత్ నిర్మాణంలో పౌరులు అందరికీ సరిసమాన భాగస్వామ్యాన్ని, ప్రాతినిధ్యాన్ని కల్పించడం తప్పనిసరి. ఈవిషయంలో ఇక ఏమాత్రం జాప్యం జరగకూడదు. దీనిలో ఏ మాత్రం జాప్యం జరిగినా సమానత్వ భావనకు, ప్రజాస్వామిక సమ్మిళిత తత్వానికి విఘాతం కలుగుతుంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**పండుగల సీజన్‌లోనే చారిత్రక పార్లమెంటు సెషన్**

"మన దేశంలో త్వరలోనే పండుగల సీజన్ మొదలుకాబోతోంది. అసోంలో రంగోలీ బిహు, ఒడిశాలో మహా బిషుబ పనా సంక్రాంతి, బంగాల్‌లో పోయిల బైశాఖ్, కేరళలో విషు, తమిళనాడులో పుథాండు, పంజాబ్ - ఉత్తరాది రాష్ట్రాల్లో బైశాఖి పర్వదినాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ వేడుకల్లో భాగం కానున్న యావత్ దేశ ప్రజలకు నా తరఫున శుభాకాంక్షలు. ఈ పర్వదినాలు అందరి జీవితాల్లో ఆనందకాంతులను నింపాలని నేను కోరుకుంటున్నాను. ఏప్రిల్ 11న మహాత్మా పూలే 200వ జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి జరగనున్నాయి. ఏప్రిల్ 16న చారిత్రక పార్లమెంటు సెషన్ మొదలుకానుంది. ఇది మన దేశ మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లను ప్రసాదిస్తుంది. రాజ్యాంగ విలువలకు, సమసమానత్వ భావనకు, ప్రజాస్వామిక స్ఫూర్తికి ఊపిరులు ఊదే నిర్ణయాన్ని ఆ మూడు రోజుల పార్లమెంటు సెషన్‌లో తీసుకోబోతున్నాం" అని ప్రధాని మోదీ వెల్లడించారు.

## స్త్రీలనే కాదు- పురుషులను కూడా
# అనుమతించని ఆలయాలున్నాయి

శబరిమల ఆలయంలో 10 నుంచి 50 ఏళ్ల వయస్సు మహిళల ప్రవేశంపై ఉన్న ఆంక్షలను కేంద్రం గట్టిగా సమర్థించింది. 2018 నాటి సుప్రీంకోర్టు తీర్పు పురుషులు ఉన్నతులని, మహిళలు తక్కువ స్థాయి వారన్న ఆపోహ ఆధారంగా ఇచ్చినట్లు అభిప్రాయపడింది. ఇది కేవలం మతపరమైన విశ్వాసాలకు సంబంధించిన విషయమని స్పష్టం చేసింది. వివిధ మతపరమైన ప్రదేశాల్లో మహిళల పట్ల వివక్షకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని తొమ్మిది మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం గురువారం కూడా విచారణ చేపట్టింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అదనపు సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ వాదనలు వినిపించారు. దేశంలో పలు ఆలయాల్లో పురుషులకు సైతం అనుమతి లేదని తుషార్ మెహతా తెలిపారు. అందుకు సంబంధించిన వివరాలను లిఖితపూర్వకంగా రాజ్యాంగ ధర్మాసనానికి సమర్పించారు. మన దేశంలో పురుషులకు ప్రవేశం లేని ఆలయాలు కూడా ఉన్నాయని, దేవి భగవతి టెంపుల్స్‌లో కొన్నేళ్లుగా ఇలాంటి ఆచారం కొనసాగుతోందని చెప్పారు. శతాబ్దాలుగా వస్తున్న ఆచారం ప్రకారం కేరళలోని కొట్టంకులంగర శ్రీ దేవి ఆలయంలో చమయవిళక్కు ఉత్సవం సందర్భంగా పురుషులు మహిళల్లా చీరకట్టుకుని వెళ్తారని తెలిపారు. ఈ అలంకరణలో ఇంట్లో మహిళలే వారికి సహాయం చేస్తారని పేర్కొన్నారు. మత విశ్వాసాలు పురుషుల కేంద్రకృతంగా లేదా మహిళా కేంద్రకృతంగా ఉన్నాయనే ప్రశ్న ఉత్పన్నం కాదని తుషార్ మెహతా వాదించారు. శబరిమల కేసులో ఇది భక్తుల విశ్వాసాలకు సంబంధించినదిగా చూడాలని తుషార్ మెహతా కోర్టుకు వివరించారు. రాజ్యాంగ నైతికత ఆధారంగా కాకుండా, మతవిశ్వాసాల ప్రాతిపదికన ఈ ఆచార వ్యవహారాలను చూడాలని అదనపు సొలిసిటర్ జనరన్ కేఎం నటరాజ్ వాదించారు.



**'మతంలోని మూఢనమ్మకాలను గుర్తించే అధికారం ఉంది'**


మతపరమైన ఆచారాల్లో ఏది మూఢనమ్మకమో, కాదో నిర్ణయించే అధికారం, హక్కు న్యాయస్థానానికి ఉందని బుధవారం సుప్రీంకోర్టు పేర్కొంది. న్యాయమూర్తులు చట్టం విషయంలో మాత్రమే నిపుణులు, మత విషయాల్లో కాదని తెలిపింది. న్యాయస్థానాలు మత ఆచారాల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేవన్న కేంద్ర వాదనకు ప్రతిస్పందనగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.

**కేసు నేపథ్యం**

2018 సెప్టెంబర్‌లో శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశంపై ఉన్న శతాబ్దాల నాటి ఆచారాన్ని సుప్రీంకోర్టు నిషేధించింది. ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 4:1 మెజారిటీ చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. ఆ ఆచారం చట్టవిరుద్ధమని, రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించి మహిళలకు ప్రవేశం కల్పించింది. అయితే, ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో పలు రివ్యూ పిటిషన్లు దాఖలయ్యాయి. 2019 నవంబర్ 14న విచారణ చేపట్టిన అప్పటి సీజేఐ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ధర్మాసనం 3:2 మెజారిటీతో ఈ అంశాన్ని 9 మంది సభ్యులుగల అత్యున్నత ధర్మాసనానికి బదిలీ చేసింది. దీనిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో, 9 మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం విచారణను చేపట్టింది. ఈనెల 22 వరకు రోజువారి విచారణ జరగనుంది. ఈ ధర్మాసనంలో జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్, జస్టిస్ ప్రసన్న బి వరాలే, జస్టిస్ ఆర్ మహదేవన్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీ ఉన్నారు. ఈ బెంచ్ ఆధ్వర్యంలో కేరళలోని శబరిమల ఆలయంతో సహా, వివిధ మత ప్రదేశాల్లో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షపై, అలాగే వివిధ మతాల్లో ఉన్న స్త్రీ మత స్వేచ్ఛ పరిధిపై విచారణ జరుగుతోంది.

# లెబనాన్‌లోని హెజ్బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడి

అమెరికా-ఇరాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు ప్రకటన వెలువడిన వెంటనే లెబనాన్‌పై ఇజ్రాయెల్ క్షిపణులతో విరుచుకుపడింది. లెబనాన్‌లోని హెజ్బొల్లా స్థావరాలే లక్ష్యంగా దాడులు చేసింది. ఈ దాడుల్లో భారీగా ప్రాణనష్టం జరిగింది. మొత్తం 254 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో వెయ్యి మందికిపైగా గాయపడ్డారు. అయితే కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత కూడా ఇజ్రాయెల్ లెబనాన్‌పై దాడికి పాల్పడటంతో ఇరాన్ ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ క్రమంలోనే హర్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్టు ప్రకటించింది. కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన వెంటనే లెబనాన్‌పై ఈ దాడులు జరిగాయి. కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా తమ మిత్రపక్షాలపై కూడా దాడులు చేయకూడదని ఇరాన్ డిమాండ్ చేయగా.. ఇజ్రాయెల్ అంగీకరించలేదు. హెజ్బొల్లా చేసే దాడులను అడ్డుకొనే లక్ష్యంతో లిటాని నది వరకు బఫర్‌జోన్‌ను ఏర్పాటు చేసుకోవడానికి మార్చి 2న ఇజ్రాయెల్ సైన్యం లెబనాన్‌లో గ్రౌండ్ ఆపరేషన్ ప్రారంభించింది. ఇప్పుడు ఆ ఆపరేషన్‌ను ఆపేందుకు ఇజ్రాయెల్ సుముఖంగా లేదు. కాల్పుల విరమణ ప్రకటన అనంతరం 10 నిమిషాల వ్యవధిలో లెబనాన్‌లోని పలు ప్రదేశాలపై ఇజ్రాయెల్ 100 ఎయిర్ స్ట్రయిక్స్ చేపట్టింది.



## 'సీట్లు పెంచకుండా మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి'

లోక్‌సభలో సీట్ల సంఖ్యను పెంచడానికి ప్రతిపాదించిన డీలిమిటేషన్ ప్రక్రియను తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా ఖండించారు. దీనిని అధికార పునర్ నిర్మాణంగా అభివర్ణించిన ఆయన, నారీ శక్తి వందన అధినియంపైనా స్పందించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు కోసం 2011 జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే, ఉత్తర భారత రాష్ట్రాల సీట్లు దాదాపు రెట్టింపు అవుతాయని ఆరోపించారు. అయితే, అదే సమయంలో లోక్‌సభలో దక్షిణ భారత రాష్ట్రాల వాటా సుమారు 24 శాతంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. లోక్‌సభలో మహిళా రిజర్వేషన్‌కు డీఎంకే వ్యతిరేకం కాదని, అయితే సభలో సీట్లను పెంచకుండా ఈ చట్టాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. "ఇది సంస్కరణ కాదు, అధికారాన్ని పునర్నిర్మించడమే. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం పార్లమెంటు పునాదులను క్రమపద్ధతిలో నాశనం చేస్తోంది. చర్చలకు, జవాబుదారీతనానికి ఒక చైతన్యవంతమైన వేదికగా ఉండాల్సిన పార్లమెంటు, తమ ప్రజల తరఫున మాట్లాడటానికి సభ్యులకు కనీసం సరైన సమయం కూడా లభించడంలేదు. సీట్లను పెంచాలన్న ఈ ప్రతిపాదన 'కనిష్ఠ ప్రభుత్వం- గరిష్ఠ పాలన' అనే వారి సొంత నినాదానికి పూర్తిగా విరుద్ధం. ఇది కేవలం ఖర్చును పెంచి, పన్ను చెల్లింపుదారులపై భారం మోపి, పార్లమెంటరీ పనితీరు నాణ్యతను నీరుగారుస్తుంది. భారతదేశాన్ని రాష్ట్రాల యూనియన్‌గా నిర్వచించే రాజ్యాంగంలోని ఆర్టికల్ 1 స్ఫూర్తికి కూడా ఇది విరుద్ధం. రాష్ట్రాల గొంతులను నొక్కడం, అర్థవంతమైన సంప్రదింపులను దాటవేయడం ప్రజాస్వామ్యం కాదు. ఇది భారతదేశ సమాఖ్య స్వభావాన్ని దెబ్బతీస్తోంది." జనాభా నియంత్రణలో విజయం సాధించిన రాష్ట్రాలకు శిక్షగా ఈ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను అభివర్ణించారు ముఖ్యమంత్రి స్టాలిన్. "ఈ ప్రక్రియ భారతీయ జనతా పార్టీ ఆధిపత్యం ఉన్న ఉత్తరాది రాష్ట్రాలకు అనుకూలంగా మారుస్తుంది. అదే సమయంలో దక్షిణ భారతదేశ గొంతును అణచివేస్తుంది. సీనియర్ నాయకుడు, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య చెప్పినట్లుగా ఇది తటస్థ ప్రక్రియ కాదు. ఇది ఒక పథకం ప్రకారం జరుగుతున్న రాజకీయ పునర్ నిర్మాణం. దీనివల్ల ఉత్తరాది రాష్ట్రాలు దాదాపు రెట్టింపు ప్రయోజనం పొందనున్నాయి. అయితే, దక్షిణాది వాటా మాత్రం సుమారు 24 శాతం వద్ద నిలిచిపోయింది. జనాభా నియంత్రణలో విజయం సాధించినందుకు తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ వంటి రాష్ట్రాలను ఇది శిక్షించడం తప్ప మరేమీ కాదు. సిద్దరామయ్య, పినరయి విజయన్, రేవంత్ రెడ్డితో సహా దక్షిణాది ముఖ్యమంత్రులు ఇది సమాఖ్యవాదాన్ని వక్రీకరించి, కొన్ని ప్రాంతాల్లో అధికారాన్ని కేంద్రీకరిస్తుందని హెచ్చరించారు." అని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నారీ శక్తి వందన్ అధినియమ్‌కు సవరణ తీసుకురావడాన్ని స్టాలిన్ ప్రశ్నించారు. ఇది కేవలం ఎన్నికల లబ్ధి కోసం చేస్తున్న రాజకీయ ఎత్తుగడ అని ఆరోపించారు. "ఈ సమయం తీవ్రమైన అనుమానాలను రేకెత్తిస్తోంది. రాష్ట్ర ఎన్నికల మధ్యలో తీవ్ర ప్రభావం చూపే నిర్ణయాన్ని ఎందుకు ముందుకు తీసుకువచ్చారు 2024 పార్లమెంట్ ఎన్నికలకు ముందు మహిళా ఓటర్లను ప్రభావితం చేయడానికి గతంలో చేసిన ప్రయత్నాల మాదిరిగానే, ఇప్పుడు కూడా ఇది మరో రాజకీయ ఎత్తుగడని నిస్సందేహంగా చెబుతున్నాను. మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను మేము గట్టిగా సమర్థిస్తున్నాం. దీనికి మేము సంపూర్ణ మద్దతు ఇస్తాం. కానీ సీట్లను పెంచకుండా, బాధ్యతాయుతంగా వ్యవహరించిన రాష్ట్రాలను శిక్షించకుండా దీనిని అమలు చేయాలి. మీ ఉద్దేశం నిజాయితీగా ఉంటే దీనిని అమలు చేయడానికి ఏదీ అడ్డురాదు." అని స్టాలిన్ అన్నారు.

## నౌకల్లోనే ఉండండి, బయటికి రావద్దు..

హర్మూజ్ జలసంధిలో చిక్కుకుపోయిన భారత నావికులకు కేంద్రం అత్యవసర అడ్వయిజరీ జారీచేసింది. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అనవసరంగా నౌకల నుంచి బయటకు రావద్దని సూచించింది. ఈ మేరకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ ఒక ప్రకటన విడుదలచేసింది. భద్రతాకారణాల దృష్ట్యా ఇరాన్ దాని పరిసర జలాల్లో చిక్కుకుపోయిన భారత నావికులు సున్నితమైన ప్రదేశాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నది. అవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని సూచించింది. ఎప్పటికప్పుడు భారత రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలని కోరింది. నౌకలలో ఉన్న నావికులు వాటిలోనే ఉండాలని పేర్కొన్నది. అప్రమత్తంగా ఉంటూ.. అధికారులు జారీచేసే సూచనలను పాటించాలని కోరింది. కంపెనీ ప్రతినిధులు, అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఉండాలని సూచించింది. దాదాపు 40 రోజుల భీకర దాడుల తర్వాత ఇరాన్-అమెరికా మధ్య రెండు రోజుల క్రితం రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అయినప్పటికీ పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తొలగిపోలేదు. అయితే ఇంతలో లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేయడం మరోసారి ఉద్రిక్తతలకు దారితీసింది. దీనిపై ఆగ్రహం వ్యక్తంచేసిన ఇరాన్ హర్మూజ్‌ను మరోసారి మూసివేసింది. దాంతో పరిస్థితి మళ్లీ ఉద్రిక్తంగా తయారైంది. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ భారత నావికులకు అడ్వయిజరీ జారీచేసింది.



## బెంగాల్‌లో మళ్లీ అదే రిపీట్ అవుద్ది

హాల్దియా: పశ్చిమ బెంగాల్ ఎన్నికల వేళ సీఎం మమతా బెనర్జీ ప్రభుత్వంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. త్వరలోనే బెంగాల్‌లో మార్పుల రాబోతుందని చెప్పారు. మోదీ గురువారం పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. 2021 ఎన్నికల్లో నందిగ్రామ్‌లో మమతా బెనర్జీపై పశ్చిమ బెంగాల్ ప్రతిపక్ష నేత సువేందు అధికారి సాధించిన విజయాన్ని మోదీ ప్రస్తావించారు. గత ఎన్నికల్లో జరిగిన ఆ అద్భుతం ఈ సారి భవానీపూర్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా పునరావృతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. "రాష్ట్రంలోని ప్రతికూల పరిస్థితులను ఓడించాలని బెంగాల్ ప్రజలు నిర్ణయించారు. అని నేను చూశాను. ఈ ఉత్సాహం, ఉత్తేజంలోనే బీజేపీ విజయం కనిపిస్తోంది. ఇది మార్పును తీసుకువచ్చే తుపాను. ఇది టీఎంసీ సర్కారుకు వీడ్కోలు. ఐదు సంవత్సరాల క్రితం మేదినిపూర్, నందిగ్రామ్ మార్పునకు మార్గాన్ని చూపాయి. ఇప్పుడు మొత్తం పశ్చిమ బెంగాల్ అదే దారిలో నడవడం ప్రారంభించింది.



ఇతర రాష్ట్రాలు ఆర్థికంగా వేగంగా ఎదుగుతున్నాయి. టీఎంసీ ప్రభుత్వం బెంగాల్ అభివృద్ధికి అడ్డంకులు సృష్టించింది. బెంగాల్‌లో ఈ ఎన్నికలు సాధారణ ఎన్నికలు కాదు. బెంగాల్‌ను అభివృద్ధి వైపుగా తీసుకెళ్లడానికి పునాదిని శక్తిమంతంగా వేసే ఎన్నికలు ఇవి. టీఎంసీ సర్కారును గద్దె దించడం అవసరం. ఇప్పుడు భారత్ వేగంగా పురోగమిస్తోంది. దేశంలో వృద్ధి వేగవంతంగా ఉందంటే అనేక రాష్ట్రాలు ముందుకు సాగుతున్నాయి. కానీ దేశం ముందుకు వెళ్తుండగా, టీఎంసీ సర్కార్ బెంగాల్‌ను వెనక్కి నెడుతోంది" అని ప్రధాన మంత్రి అన్నారు.

**చొరబాటుదారుల పరిశ్రమలు పెరిగాయి..**

ఒకప్పుడు భారత పురోగతికి పునాది వేసిన తయారీ, వాణిజ్యాన్ని బలపరిచిన బెంగాల్‌ను టీఎంసీ అన్ని అభివృద్ధి సూచికల్లో దిగజార్చిందని మోదీ చెప్పారు. 'ఈ పరిస్థితి మేదినిపూర్, హాల్దియా ప్రజల కంటే ఎవరికి బాగా ఎవరు తెలుసు? శతాబ్దాల క్రితమే చారిత్రక తమ్రలిప్త (ఖుఎతీఖుశ్రీఅజ్ఞు ఖఆఅస్త్రసశీఎ)తో వాణిజ్యం జరిగిన పోర్ట్ నగరం. హాల్దియా ఆధునిక భారతదేశంలోని ప్రధాన పారిశ్రామిక కేంద్రాల్లో ఒకటి. కానీ ఇటీవల దశాబ్దాల్లో హాల్దియాలో కర్మాగారాలు మూతపడ్డాయి. ఒకప్పుడు దేశం నలుమూలల నుంచి ప్రజలు హాల్దియాకు వచ్చేవారు. ఇప్పుడు ఇక్కడి యువత ఉద్యోగాల కోసం అండమాన్, ఒడిశాకు వలస వెళ్తున్నారు. టీఎంసీ సర్కార్‌లో చొరబాటుదారుల పరిశ్రమలు మాత్రమే పెరిగాయి. నకిలీ పత్రాలు తయారు చేయడం, పశువుల అక్రమ రవాణా వంటి రంగాలు అభివృద్ధి చెందాయి" అని ఆయన అన్నారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో 294 స్థానాలకు ఏప్రిల్ 23, ఏప్రిల్ 29 తేదీల్లో రెండు దశల్లో ఎన్నికలు జరుగుతాయి. ఓట్ల లెక్కింపు మే 4న ఉంటుంది.

# మారని కోల్‘కథ’.. లఖ్‌నవూను గెలిపించిన ముకుల్ చౌదరి



కోల్‌కతా: ఐపీఎల్ 2026లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నిర్ణీత 20 ఓవర్లలో 181/4 స్కోరు చేసింది. ఈ లక్ష్యాన్ని లఖ్‌నవూ సరిగ్గా 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఆయుష్ బదోని (54; 34 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సులు) రాణించాడు. ఒక దశలో 128 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన లఖ్‌నవూను ముకుల్ చౌదరి (54లి; 27 బంతుల్లో 2 ఫోర్లు, 7 సిక్సులు) ధనాధన్ ఇన్నింగ్స్ ఆడి గెలిపించాడు. కోల్‌కతా బౌలర్లలో వైభవ్ అరోరా, అనుకుల్ రాయ్ తలో 2, సునీల్ నరైన్, కార్తిక్ త్యాగి, కామెరూన్ గ్రీన్ తలో వికెట్ పడగొట్టారు. ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌లు ఆడిన కోల్‌కతాకు ఇది మూడో ఓటమి. పంజాబ్‌తో ఆడాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దవడంతో కేకేఆర్‌కు ఓ పాయింట్ దక్కింది.

**ఆఖరి ఓవర్లో ఏం జరిగిందంటే..**

లఖ్‌నవూ విజయానికి ఆఖరి ఓవర్లో 14 పరుగులు అవసరమయ్యాయి. క్రీజులో ఉన్న అవేశ్ ఖాన్ మొదటి బంతికి సింగిల్ తీసి, ముకుల్ చౌదరికి స్ట్రైక్ అందించాడు. రెండో బంతికి ముకుల్ సిక్స్ బాదాడు. అప్పుడు సమీకరణం 4 బంతుల్లో 7 పరుగులుగా మారింది. 3, 4 బంతులకు పరుగులు రాకపోవడంతో ఉత్కంఠ మరింత పెరిగింది. 2 బంతులకు 7 పరుగులుగా సమీకరణం మారింది. అయితే అయిదో బంతికి ముకుల్ సిక్స్ బాదడంతో స్కోర్లు సమమయ్యాయి. ఆఖరి బంతికి షాట్ మిస్ అయినా... బై రూపంలో ఒక పరుగు రావడంతో లఖ్‌నవూ గట్టెక్కింది.

తొలుత బ్యాటింగ్ చేసిన కోల్‌కతా బ్యాటర్లలో కెప్టెన్, ఓపెనర్ అజింక్య రహానె (41; 24 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులు),

వన్‌డౌన్ బ్యాటర్ రఘువంశీ (45; 33 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులు) రాణించారు. రొవ్‌మన్ పావెల్ (39; 24 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులు), కామెరూన్ గ్రీన్ (32; 24 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) కూడా మెరిశారు. లఖ్‌నవూ బౌలర్లలో ప్రిన్స్ యాదవ్, మణిమారన్ సిద్ధార్థ్, దిగ్వేశ్ రాఠీ, అవేశ్ ఖాన్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

# వైభవ్ చూపిన బాటలో: యశస్వి జైస్వాల్



గువాహటి: ముంబయి ఇండియన్స్‌తో మంగళవారం నాటి మ్యాచ్‌లో దిగ్గజ ఫాస్ట్‌బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రాను వైభవ్ సూర్యవంశీ ధాటిగా ఎదుర్కోవడం తమ జట్టులోని మిగతా బ్యాటర్లకూ ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందని రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ చెప్పాడు. మ్యాచ్‌లో బుమ్రా వేసిన తొలి బంతినే వైభవ్ సిక్సర్‌గా మలిచాడు. అదే ఓవర్లో ఇంకో సిక్సర్ కూడా బాదాడు. మహా మహా బ్యాటర్లను కూడా ఇబ్బంది పెట్టే పేసర్‌ను 15 ఏళ్ల కుర్రాడు ఇలా ఎదుర్కోవడం సంచలనం రేపింది. ఈ నేపథ్యంలో యశస్వి మాట్లాడుతూ.. “బుమ్రా తొలి బంతికే వైభవ్ సిక్సర్ బాదాడు. ఇలాగే నీవైన షాట్లు ఆడుతూ ఉండు అని అతడికి చెప్పాను. బుమ్రా దిగ్గజ బౌలర్లలో ఒకడు. అలాంటి బౌలర్ బంతులను వైభవ్ ఎలా ఎదుర్కోవడం గొప్పగా అనిపించింది. మనం కూడా బౌలర్లపై ఎదురుదాడి చేయొచ్చు అనే విశ్వాసాన్ని మిగతా బ్యాటర్లకు అతను ఇచ్చాడు. నా మీద కూడా అతను ఒత్తిడిని తొలగించాడు. మా భాగస్వామ్యాన్ని ఎంతో ఆస్వాదించాను” అని చెప్పాడు. ఈ మ్యాచ్‌లో యశస్వి 32 బంతుల్లోనే 77 పరుగులతో అజేయంగా నిలవగా.. వైభవ్ 14 బంతుల్లో 39 పరుగులు చేసి ఔటయ్యాడు. వర్షం వల్ల 11 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో రాయల్స్ 3 వికెట్లకు 150 పరుగులు చేయగా.. ముంబయి 123/9కు పరిమితమైంది.

# టీ20 క్రికెట్లో బ్రెజిల్ అమ్మాయి వరల్డ్ రికార్డు



టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర లిఖితమైంది. బ్రెజిల్ మహిళల జట్టు కెప్టెన్ లారా కార్డోసో అసాధారణ బౌలింగ్ ప్రదర్శనతో ప్రపంచ రికార్డు సృష్టించింది. బీసీఏ కలహారీ మహిళల టీ20ఐ టోర్నమెంట్ 2026లో భాగంగా లెసోతోతో జరిగిన మ్యాచ్‌లో ఆమె ఈ ఘనత సాధించింది. కార్డోసో కేవలం 3 ఓవర్లు బౌలింగ్ చేసి, 4 పరుగులు మాత్రమే ఇచ్చి ఏకంగా 9 వికెట్లు పడగొట్టడం విశేషం. ఈ అద్భుత ప్రదర్శనతో, పురుషులు, మహిళల టీ20 క్రికెట్ చరిత్రలో ఒకే ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు తీసిన తొలి క్రీడాకారిణిగా లారా కార్డోసో నిలిచింది. ఇంతకుముందు పురుషుల టీ20ల్లో సోనమ్ యేషే (8/7), మహిళల క్రికెట్‌లో రోమాలియా (7/0) పేరిట ఉన్న రికార్డులను ఆమె అధిగమించింది. తన రెండో ఓవర్లో హ్యాట్రిక్‌తో ప్రత్యర్థి పతనాన్ని శాసించిన కార్డోసో, ఆ తర్వాత ఓవర్లలోనూ వికెట్ల వేట కొనసాగించింది. ఆమె ధాటికి లెసోతో జట్టు కేవలం 6.2 ఓవర్లలో 13 పరుగులకే కుప్పకూలింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన బ్రెజిల్ జట్టు, రాబర్టా ఏవరీ (48), మోనిక్ మచాడో (69 నాటౌట్) రాణించడంతో 202 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం లెసోతోను స్వల్ప స్కోరుకే కట్టడి చేసి 189 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. ఈ టోర్నమెంట్‌లో బ్రెజిల్ జట్టు ఆద్యంతం అద్భుత ఫామ్‌లో కొనసాగుతోంది. గతంలో జాంబియాపై జరిగిన మ్యాచ్‌లోనూ 174 పరుగుల తేడాతో గెలుపొందింది. ఆ మ్యాచ్‌లో జాంబియాను 26 పరుగులకే ఆలౌట్ చేయడంలో మరియా రిబేరో 5 వికెట్లతో, కార్డోసో 3 వికెట్లతో కీలకపాత్ర పోషించారు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో రాణిస్తూ బ్రెజిల్ ఈ టోర్నీలో బలమైన శక్తిగా నిలుస్తోంది.

# రామాయణం: అభినవ సీతాదేవి ముందున్న సవాళ్లు





భారతీయ చలనచిత్ర చరిత్రలో –రామాయణం– కథకు.. అందులోని సీతాదేవి పాత్రకు ఒక గొప్ప పవిత్రత ఉంది. ప్రస్తుతం నితీష్ తివారీ దర్శకత్వంలో భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న –రామాయణం– చిత్రంలో సీతాదేవిగా సాయి పల్లవి ఎంపిక కావడం సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. పురాణాల్లో సీతమ్మను –పంకజముఖి– అని, సాక్షాత్తు లక్ష్మీదేవి స్వరూపమని వర్ణించారు. జనక మహారాజుకు భూమిలో లభించిన ఆ పవిత్ర మూర్తి పాత్రలో సాయి పల్లవి ఎలా ఒదిగిపోతుందనే అంశంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయినప్పటికీ దర్శకుడు నితీష్ తివారీ – హీరో రణబీర్ కపూర్ మాత్రం సీతమ్మ పాత్రకు సాయి పల్లవి తప్ప మరొకరిని ఊహించుకోలేమని బలంగా నమ్ముతున్నారు. అయితే సాయిపల్లవిని ప్రతిభ ప్రాతిపదికగా ఎంపిక చేసారు కానీ.. అందం ప్రాతిపదికగా కాదని కొందరు నెటిజనులు విమర్శిస్తున్నారు. గతంలో సీతాదేవి పాత్రను పోషించిన దిగ్గజ నటీమణులతో సాయి పల్లవిని ప్రజలు పోల్చి చూస్తున్నారు. ముఖ్యంగా నాటి మేటి కథానాయిక, అభినయనేత్రి అంజలీదేవి తర్వాత సీతమ్మ అంటే ఇలాగే ఉంటుందేమో అనేంతగా జయప్రద –సీతా కళ్యాణం– చిత్రంలో మెప్పించారు. ఒక తీర్చిదిద్దిన శిల్పంలా జయప్రద ఆ పాత్రలో అద్భుతంగా కనిపించడమే కాకుండా.. హిందీలో కూడా మూడుసార్లు సీతగా నటించి మెప్పించారు. అలాగే నయనతార సైతం –శ్రీరామరాజ్యం– చిత్రంలో ఎంతో ఒద్దికగా, చక్కని అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ దిగ్గజ తారల సరసన సాయి పల్లవి తనదైన ముద్ర వేయడం ఇప్పుడు తన ముందున్న ప్రధాన సవాల్‌గా మారింది. సీనియర్ నటి వాణిశ్రీ విషయానికి వస్తే.. తన అద్భుత నటనా సామర్థ్యంతో సత్యభామ వంటి పౌరాణిక పాత్రల్లో మెప్పించారు. తన రంగు తక్కువైనా ఆకర్షణీయమైన ముఖకవళికలతో తనను తాను ఒక శిల్పంలా మలుచుకుని పౌరాణిక పాత్రలకు ప్రాణం పోశారు. సీతాదేవి వంటి పాత్రల్లో నటించేటప్పుడు కేవలం నటన మాత్రమే కాకుండా.. ఆ పాత్రకు తగ్గ ఆహార్యం, పవిత్రత, గాంభీర్యం ప్రతిబింబించాలి. సీనియర్ నటీమణులు నెలకొల్పిన ఆ ఉన్నత ప్రమాణాలను అందుకోవాలంటే సాయి పల్లవి తన అభినయంతో పాటు బాహ్య సౌందర్యం విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ చూపాల్సి ఉంటుంది.

సాధారణంగా పౌరాణిక పాత్రల చిత్రీకరణలో నటీనటుల బాహ్య సౌందర్యం కీలక పాత్ర పోషిస్తుంది. రాకుమార్తెలు లేదా దేవతల పాత్రలకు ఉండే ప్రత్యేక ఆహార్యానికి ప్రేక్షకులు ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. కేవలం నటన బాగుంటే సరిపోదని ఆ పాత్ర రూపానికి కూడా న్యాయం చేయాలని విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో –ఆదిపురుష్– చిత్రంలో సీతాదేవిగా నటించిన కృతి సనన్ పై వచ్చిన విమర్శలను ఇక్కడ గుర్తుంచుకోవాలి. ఆధునిక శైలితో కనిపించే నటీమణుల ఆహార్యం పౌరాణిక పాత్రల పవిత్రతను దెబ్బతీసే అవకాశం ఉన్నందున మేకర్స్ ఈ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. సాయి పల్లవికి ఉన్న సహజమైన నటన.. తనకు ప్రేక్షకుల్లో ఉన్న గౌరవం ఈ సినిమాకు ప్లస్ పాయింట్ కానున్నాయి. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటూ... కేవలం నటనకు ప్రాధాన్యత ఇచ్చే సాయి పల్లవి తన అద్భుత ప్రదర్శనతో విమర్శలను పటాపంచలు చేస్తుందని అభిమానులు బలంగా విశ్వసిస్తున్నారు. బాహ్య సౌందర్యం కంటే ఘాఢమైన ముద్ర వేసే అభినయం ద్వారానే సీతమ్మలోని పవిత్రతను ఆవిష్కరించవచ్చని అభిమానులు వాదిస్తున్నారు. ఏది ఏమైనా భారతీయ వెండి తెరపై అభినవ సీతాదేవిగా సాయి పల్లవి చేసే ప్రయాణం ఎలాంటి చర్చకు తావిస్తుందో వేచి చూడాలి.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com